ong-8_ong-8.qxd 3/6/2026 11:48 PM Page 1



## ఇంటి పన్ను,నీటి ఛార్జీలు సకాలంలో చెల్లించాలి

**మాధవధార, మార్చ్ 6, ప్రభాతవార్త**



ఇంటి పన్ను, నీటి ఛార్జీలు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని నార్త్ జోన్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ శేఖర్ విజ్ఞప్తి చేశారు.ఈమేరకు జీవీఎంసీ 53వ వార్డు పరిధి మర్రిపాలెం, మహారాణి వీధిలో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న మొండి బకాయిదారుల మంచి నీటి కుళాయి కనెక్షన్ ను శుక్రవారం తొలగించారు.తక్షణం పెండింగ్ లో ఉన్న ఇంటి పన్ను,నీటి ఛార్జీలు చెల్లించాలని లేని పక్షంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి శాఖ పరమైన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.ఆయన వెంట సచివాలయం అడ్మిన్, నీటి సరఫరా సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తేన్నేటి నగర్‌లో యూజీడీ నిర్వహణ లోపం

**మాధవధార, మార్చి 6, ప్రభాతవార్త**



జీవీఎంసీ 50వ వార్డు తేన్నేటి నగర్ లో యూజీడీ (అండర్ గ్రౌండ్ డ్రైనేజీ) వ్యవస్థ నిర్వహణ లోపం కారణంగా మురుగునీరు రోడ్లపై పొంగిపొర్లుతూ, తరచూ పైపులైన్లలో అడ్డంకులు ఏర్పడుతున్నాయి. దీంతో తేన్నేట్టి నగర్ లో ప్రజలు తరచూ ఇబ్బంది పడుతున్నారు. పాత పైపులైన్లు,ఇతర వ్యర్థాలను కలపడం,చెత్త వేయడం,పనుల నత్తనడక కారణంగా ప్రజలు దుర్వాసన, పారిశుధ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు,ఉద్యోగాలకు వెళ్లే ప్రజలు అటువైపుగా వెళుతున్న సమయంలో ముక్కు మూసుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.దీనివల్ల మురుగునీరు వీధుల్లోకి చేరి, అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని,కావున శాశ్వత పరిష్కారం కోసం అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు

## పిఎం మాతృ వందన యోజనను వినియోగించుకోవాలి

**ఆనందపురం, మార్చి 6, ప్రభాతవార్త**



గర్భిణీలకు, పాలిచ్చే తల్లుల ప్రయోజనార్థం కేంద్ర ప్రభుత్వం అమలు జరుపుతున్న ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలనిమహిళా మరియు శిశు సంక్షేమ శాఖ సీడీపీఓ ఎం.శ్రీదేవి సూచించారు. మండలంలోని లొడగలవానిపాలెం, గుడిలోవ గ్రామాలలో శుక్రవారం జిల్లా స్త్రీ మరియు శిషు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గర్భధారణ సమయంలో స్త్రీలకు పౌష్టికాహారం, వేతన నష్టాన్ని భర్తీ చేయడానికి, మొదటి బిడ్డకు రూ.5వేలు రెండు వాయిదాలలోను, ఆడపిల్లల ప్రోత్సాహం కింద రెండో కాన్పులో ఆడబిడ్డ పుడితే కేంద్ర ప్రభుత్వం రూ.6వేలు ఒకే వాయిదాలో ప్రోత్సాహకంగా అందిస్తుందని వివరించారు. ఈ పథకం తల్లి, శిశు మరణాల రేటును తగ్గించడంతో పాటు పాలిచ్చే తల్లులు మంచి ఆహారం తీసుకోవడానికి ఆర్థిక భద్రత కల్పిస్తుందని చెప్పారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ పి.వి.వి.రత్నం పోషకాహారం, ఆరోగ్యం, భద్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని ఉపాధ్యాయులు ప్రచారం

**పద్మనాభం, మార్చి 6, ప్రభాతవార్త:**



మండలంలో రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక మోడల్ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని కోరుతూ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు శుక్రవారం చెరువుల పనుల కూలీలు వద్ద ప్రచారం చేశారు. ఈ సందర్బంగా పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు మూర్తి, దీక్షితులు, సిబ్బంది, ఇదే గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు ఆర్ జగదీష్ బాబు ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న పెద్ద చెరువులో పనిచేస్తున్న సుమారు రెండు వందల మంది కూలీలను కలిసి ప్రభుత్వం విద్యాపరంగాను కల్పిస్తున్న పథకాలు, సదుపాయాలను వివరించారు.దీంతో పిల్లను తమ పాఠశాలలో చేర్పిస్తే నాణ్యమైన విద్యను పొందుతారని వారు ఉద్బోదించారు.

## బర్మా కాలనీలో భూ కబ్జాలపై చర్యలు తీసుకోండి

**గాజువాక,మార్చి 6,ప్రభాతవార్త**



పెదగంట్యాడ మండలం బర్మా కాలనీ శివారు భూముల్లో జరుగుతున్న అక్రమ ఆక్రమణలను నిలిపివేసి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని బర్మా ఆంధ్రా కాందిశీకుల కేంద్ర సంఘం డిమాండ్ చేసింది. ఎటువంటి పట్టాలు, జీవీఎంసీ అనుమతులు లేకుండా కొంతమంది తప్పుడు పత్రాలతో ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించింది. ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని పేర్కొంది.ఈ నేపథ్యంలో మార్చి 8న బర్మా కాలనీలో బహిరంగ సభ, మార్చి 9న విశాఖ కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా కెజిబివి పాఠశాలలో ఆటలపోటీలు

**పద్మనాభం, మార్చి 6, ప్రభాతవార్త**



మండలంలో కృష్ణాపురం గ్రామంలో ఉన్న కెజిబివి పాఠశాలలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా శుక్రవారం విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు ఆటల పోటీలు నిర్వహించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, పరుగు, బ్యాడ్మింటన్ పోటీలను ఏర్పాటు చేశారు. అనంతరం మహిళా దినోత్సవం ప్రత్యేకతను మండల బిజెపి అధ్యక్షరాలు తమటపు నాగమణి వివరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సోమేశ్వరరావు,పాలూరి కృష్ణారావు పాల్గొన్నారు.

## వైభవంగా సంతోషిమాత ఆలయ పునః నిర్మాణ శంకుస్థాపన

**గాజువాక, మార్చి 6, ప్రభాతవార్త**



జీవీఎంసీ 69వ వార్డ్ తుంగలం ప్రాంతంలో వెలసిన శ్రీ సంతోషిమాత అమ్మవారి ఆలయ పునః నిర్మాణ పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఉదయం 9:36 గంటలకు అభిజిత్ లగ్న పుష్కరాంశ ముహూర్తంలో భువనేశ్వరి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ రామానంద భారతి స్వామి వారి అమృత హస్తాలతో శంకుస్థాపన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. శాస్త్రోక్తంగా వేద పారాయణం ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పదిమంది వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ, 11 మంది దంపతులు పీఠాధిపతుల సమక్షంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం తారక రామ కళ్యాణ మండపంలో రామానంద భారతి స్వామి వారు ప్రత్యేక ఉపాసన చేసి భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. దేవాలయ పునః నిర్మాణం వల్ల సమాజానికి, స్థానిక ప్రజలకు అమ్మవారి కృపాకటాక్షాలు లభిస్తాయని స్వామి వారు ఆశీర్వదించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై శంకుస్థాపన శిలలకు పూజలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ పునః నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు తెలిపారు.

## కూర్మన్నపాలెం జాతీయ రహదారిపై ప్రమాదం

### - తృటిలో తప్పిన ప్రాణాపాయం

**గాజువాక,మార్చి 6,ప్రభాతవార్త**



కూర్మన్నపాలెం జాతీయ రహదారిపై శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన లారీ ఒక కారును వెనుక నుంచి బలంగా ఢీకొనడంతో కారు పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. అయితే, కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు ప్రాణాలతో బయటపడటంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. పోలీసుల సమా చారం ప్రకారం.. నక్కపల్లి నుంచి విశాఖపట్నం వైపు ఏడుగురు ప్రయాణికులతో వెళ్తున్న కారు, కూర్మన్నపాలెం సమీపంలోకి రాగానే వెనుక నుంచి వచ్చిన లారీ అతివేగంగా ఢీకొట్టింది. ఈ ధాటికి కారు వెనుక భాగం పూర్తిగా ధ్వంసమైంది. ప్రమాద సమయంలో కారులో ఏడుగురు వ్యక్తులు ఉన్న ప్పటికీ, ఎవరికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. దర్యాప్తు చేస్తున్న పోలీసులు సమాచారం అందుకున్న దువ్వాడ పోలీసులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బాధితుల నుంచి వివరాలు సేకరించి, ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు. జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ధ్వంసమైన వాహనాలను పక్కకు తొలగించారు. ఈ మేరకు దువ్వాడ పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు.

## హక్కుల రక్షణకే మహిళల ఐక్య పోరాటం

**గాజువాక,మార్చి 6,ప్రభాతవార్త**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐద్వా మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యంలో గుల్లపాలెం సామాజిక భవనంలో వేడుకలు జరిగాయి. ఈ సందర్బంగా ఐద్వా జోన్ కార్యదర్శి ఆర్. విమల, అధ్యక్షురాలు బి. మమత మాట్లాడుతూ.. నేటి సమాజంలో మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల నుండి కూలీల వరకు వేధింపులు పెరిగాయని, గంజాయి మాఫియా వల్ల యువతులపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. వరకట్న వేధింపులు, కులాంతర వివాహాల హత్యలు స్త్రీ జాతికి శాపంగా మారాయని, ప్రభుత్వ చట్టాలు పటిష్టంగా అమలు కావాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం మహిళలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్మల, కృష్ణవేణి, అరుణ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ శాఖల పనితీరుపై ప్రత్యేకాధికారి సమీక్ష

**ఆనందపురం, మార్చి 6, ప్రభాతవార్త**



మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల ప్రత్యేకాధికారి కె.రామారావు వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా మండలంలోని వివిధ గ్రామాలలో అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పైన, సంక్షేమ పథకాలు అమలు తీరుపై సమీక్షించారు. అనంతరం రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాల పరిస్థితిని, విద్యార్థుల విద్యా కౌశలమును పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల విద్య శాఖధికారి యోగేంద్రనాద్, మండల స్వర్ణ గ్రామ అధికారి శ్రీరామమూర్తి, ఐసీడీస్ సూపెర్ వైజర్ శ్రీమతి. వి.రత్నం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 8న తునిపాలంలో నూకాలమ్మ తల్లి గుడి ప్రారంభం

**పద్మనాభం, మార్చి 6, ప్రభాతవార్త**



మండలంలో తునిపాలం గ్రామంలో లక్షలాది రూపాయలతో నూతనంగా నిర్మించిన నూకాలమ్మ తల్లి గుడి ఈనెల ఎనిమిదవ తేదీన ప్రారంభించనున్నట్లు గ్రామ పెద్దలు తాలాడ సూరినాయుడు చెప్పారు. అయితే గుడిలేకపోవడంతో వేపచెట్టు వద్ద ప్రతి సంవత్సరం కొత్త అమావాస్య నాడు గ్రామ ప్రజలు పూజలు చేసేవారు. దీంతో గ్రామ ప్రజలు, ఇతర గ్రామ ప్రజలు విరాళాలు సుమారు పది లక్షల రూపాయలతో ఈ గుడిని నిర్మించారు. ఆదివారం అమ్మవారి విగ్రహం ప్రతిష్ఠ, ఆలయం ప్రారంభం జరుగుతుందని చెప్పారు. అలాగే మద్యాహ్నం బారీ అన్నసమారాధన జరుగుతుందని అన్నారు.

## చెట్టు పై నుంచి జారిపడి గీత కార్మికుడు మృతి

**ఆనందపురం, మార్చి 6, ప్రభాతవార్త**



ఆనందపురం మండలంలోని గంభీరం పంచాయతీ యాతపేటలో తాటిచెట్టు పై నుంచి పడి గీత కార్మికుడు మృతి చెందాడు. ఆనందపురం పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జి.నర్సింగరావు (51) అనే గీత కార్మికుడు కల్లు చేకరించడానికని తాటి చెట్టు ఎక్కి అదుపుతప్పి కిందకు పడిపోయాడు. ఈ సంఘటనలో అతనికి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అందిన ఫిర్యాదు మేరకు ఆనందపురం సిఐ.సిహెచ్ వాసునాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మురళీనగర్‌లో అగ్ని ప్రమాదం - ఫర్నిచర్ దగ్ధం

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**





నగరంలోని మురళీనగర్ సెక్టార్-11 ప్రాంతంలో ఉన్న గ్రూప్ హౌస్‌లో శుక్రవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంట్లో ఉన్న ఎయిర్ కండిషనర్ (ఏసీ) నుంచి మంటలు చెలరేగినట్లు స్థానికులు తెలిపారు.మంటలు వేగంగా వ్యాపించి బెడ్‌రూమ్‌లో ఉన్న ఫర్నిచర్‌తో పాటు ఇతర గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో కుటుంబ సభ్యులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు.

## బిర్లా జంక్షన్‌లో ఏటీఎం ధ్వంసం

### - అగంతకుడి కోసం పోలీసుల గాలింపు

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**




నగరంలోని మాధవధార బిర్లా జంక్షన్ వద్ద శుక్రవారం వేకువజామున గుర్తుతెలియని వ్యక్తి ఏటీఎంను ధ్వంసం చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తూ దర్యాప్తు చేపట్టారు. దుండగుడు ఏటీఎం పైభాగాన్ని పగలగొట్టి ధ్వంసం చేసినట్లు పోలీసులు తెలిపారు. అదే సమయంలో సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని కూడా స్వల్పంగా ధ్వంసం చేసినట్టు సమాచారం. ఈ ఘటనతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. అగంతకుడి గుర్తింపు.. ఏటీఎంను ధ్వంసం చేసిన వ్యక్తిని మీసాల శ్రీనివాస రావుగా పోలీసులు గుర్తించినట్లు సమాచారం. అతడు గతంలో పకోడీ బండి వ్యాపారం చేసినట్లు తెలుస్తోంది.ఈ ఘటన ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకోగా నిందితుడిని పట్టుకోవడానికి ఎయిర్‌పోర్ట్, కంచరపాలెం పోలీస్ స్టేషన్ల సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చేపట్టారు. ఇదిలా ఉండగా మాధవధార ప్రాంతంలో ఇలాంటి ఘటన జరగడంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. నిందితుడిని త్వరగా పట్టుకోవాలని ప్రజలు పోలీసులను కోరుతున్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా బాలికలకు అవగాహన

### - పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ సంక్షేమ బాలికల వసతి గృహంలో శుక్రవారం బాలికలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వుమన్ సబ్-ఇన్స్పెక్టర్ లక్ష్మి, పోలీసు సిబ్బంది బాలికలతో మమేకమై వారిని పెందుర్తి పోలీస్ స్టేషన్‌కు ఆహ్వానించి ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లో జరిగే విధులు, కేసుల నమోదు విధానం, ప్రజలకు పోలీసులు అందించే సేవలు, ఫ్రెండ్లీ పోలీసింగ్ గురించి బాలికలకు వివరించారు.బాలికలు తమ రోజువారీ జీవితంలో ఎదురయ్యే సమస్యలు, వేధింపులు లేదా ప్రమాదకర పరిస్థితుల నుంచి ఎలా రక్షించుకోవాలి, అత్యవసర సమయంలో పోలీసులను ఎలా సంప్రదించాలి అనే అంశాలపై కూడా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ మాట్లాడుతూ బాలికలు ధైర్యంగా ఉండాలని, చదువులో ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, వసతి గృహ నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం బాలికల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో, పోలీసులపై విశ్వాసం బలపడటంలో ఉపయోగపడిందని తెలిపారు.

## నరవ గురుకులంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

### - మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచన

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**



పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని నరవ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ విద్యార్థి దశ జీవితంలో అత్యంత కీలకమని తెలిపారు. ఈ దశలో క్రమశిక్షణతో చదువుకుని మంచి అలవాట్లు పెంపొందించుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని సూచించారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాలను నిర్ణయించుకొని పట్టుదలతో చదువుకుంటే విజయాన్ని సాధించగలరని వివరించారు. యువతలో మత్తు పదార్థాల వినియోగం వల్ల అనేక జీవితాలు నాశనం అవుతున్నాయని ఉదాహరణలతో వివరించారు. విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చెడు స్నేహితుల ప్రభావానికి లోనుకాకుండా మంచి స్నేహాలను ఎంచుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, గురువుల సూచనలను పాటించాలని కూడా తెలిపారు.విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగి సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని ఇన్స్పెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అబ్బురపరిచిన మాక్ డ్రిల్..!

### - అత్యవసర పరిస్థితులపై అవగాహన

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**



పెందుర్తి మండలం నరవ గ్రామ పరిధిలో ఉన్న పారాదీప్-హైదరాబాద్ పైప్‌లైన్ (పి హెచ్ పి ఎల్) వద్ద శుక్రవారం ఆఫ్-సైట్ డిజాస్టర్ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్), సౌత్ ఈస్టర్న్ రీజన్ పైప్‌లైన్స్ (ఎస్ ఇ ఆర్ పి ఎల్), విశాఖ టెర్మినల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.పైప్‌లైన్ ద్వారా పెట్రోలియం ఉత్పత్తులు రవాణా జరుగుతున్న నేపథ్యంలో అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు సంబంధిత శాఖలు సమన్వయంతో ఎలా స్పందించాలి అనే అంశాన్ని పరీక్షించడానికి ఈ మాక్ డ్రిల్ నిర్వహించారు. ప్రజలకు భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ పాల్గొని ఇండియన్ ఆయిల్ సంస్థ అధికారులు, ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ కార్యక్రమం సజావుగా జరిగేలా చర్యలు చేపట్టారు. పైప్‌లైన్ సమీపంలో ఎలాంటి తవ్వకాలు చేయకూడదని, అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ఇండియన్ ఆయిల్ అధికారులు గ్రామ ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అధికారులు, పెందుర్తి పోలీసులు, స్థానిక గ్రామ ప్రజలు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. మాక్ డ్రిల్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన పెరిగిందని అధికారులు తెలిపారు.

## మహిళా సాధికారతకు పోలీసుల వాకథన్

### - కైలాసగిరిలో క్రీడా పోటీలు మహిళా భద్రతపై అవగాహన

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**






అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అనకాపల్లి జిల్లా పోలీసులు మహిళా సాధికారత, భద్రత లక్ష్యంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్త ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పర్యవేక్షణలో శుక్రవారం భారీ వాకథన్ ర్యాలీతో పాటు క్రీడా పోటీలు నిర్వహించారు.ఉత్సాహంగా వాకథన్ జిల్లా ఆర్మ్ రిజర్వ్ సిబ్బంది ఆధ్వర్యంలో ఆర్మ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయం నుంచి కైలాసగిరి జంక్షన్ మీదుగా పోలీస్ క్వార్టర్స్ వరకు వాకథన్ ర్యాలీ నిర్వహించారు. రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు, మన్మథరావు, సంజీవరావు నాయకత్వంలో సాగిన ఈ ర్యాలీలో మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది, ఆర్ఎస్ఐలు ఆదినారాయణ, ప్రసాద్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మహిళా హక్కులు, భద్రతపై నినాదాలు చేశారు. క్రీడా పోటీల్లో ఉత్సాహం కైలాసగిరి మైదానంలో మహిళా పోలీస్ సిబ్బందికి పలు క్రీడా పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలు, మ్యూజికల్ ఛైర్, లెమన్ అండ్ స్పూన్, టెన్నికాయిట్, షటిల్ బ్యాడ్మింటన్, టగ్ ఆఫ్ వార్ వంటి పోటీల్లో మహిళా పోలీసులు చురుగ్గా పాల్గొని తమ ప్రతిభను చాటారు.'శక్తి యాప్ వినియోగంపై సూచనలు ఈ సందర్భంగా రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం రూపొందించిన'శక్తి యాప్‌ను ప్రతి మహిళా తమ స్మార్ట్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ యాప్ రక్షణ కవచంలా పనిచేస్తుందని తెలిపారు. జిల్లాలో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, విద్యాసంస్థల్లో శక్తి బృందాలు నిరంతరం నిఘా ఉంచుతున్నట్లు వివరించారు. మహిళా సాధికారత లక్ష్యం మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రోత్సాహం ఇవ్వడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. మహిళా భద్రత పట్ల పోలీసుల నిబద్ధతను చాటిన ఈ కార్యక్రమాలు స్థానికులను ఆకట్టుకున్నాయి.

## బాలింతల డెలివరీలు ఇక్కడే జరగాలి

### - కేజీహెచ్ రిఫర్ చేయకూడదు: జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ ఆర్ నరేంద్ర సింగ్



**అగనంపూడి, ప్రభాతవార్త**

అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింత డెలివరీ ఇక్కడ జరగాలని జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ ఆర్ నరేందర్ సింగ్ అన్నారు. గాజువాక నియోజకవర్గం పరిధిలో ఉన్న పీహెచ్సీలు, యూపీ సీలు వచ్చే బాలింతలను డీలివరీ కోసం చేయకూడదని కేజీహెచ్ రిఫర్ చేయకూడదని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రి అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయి కావున బాలింతలకు ఇక్కడే డెలివరీ చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో అధికారుల సమన్వయంతో బాలింతలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, తల్లి,బిడ్డ సురక్షితంగా ఉండాలని, ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిండెంట్ గోపికృష్ణ, వైద్యాధికారులు పాల్గొన్నారు. నూతనంగా నిర్మిస్తున్న హాస్పిటల్‌ను లేబులను పరిశీలించారు, త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా కృషి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.


VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, KONDA SHYAM SUNDAR RAO S/O KONDA NARAYAN RAO, previously called KONDA SHYAM SUNDR RAO R/O 41-31-86/52, SURIBABU NAGAR, VISAKHAPATNAM, now changed my name from KONDA SHYAM SUNDR RAO to KONDA SHYAM SUNDAR RAO. Henceforth I will be called as KONDA SHYAM SUNDAR RAO for all purposes. (Ro.No.45760)

★ I, PANTHURU PRAFULLA S/O PANTHURU NAGARI, previously called P PRAFUL KUMAR R/O ASHRAYAGADA, VIA-GUMMA, GAJAPATI,ODISHA, now changed my name from P PRAFUL KUMAR to PANTHURU PRAFULLA. Henceforth I will be called as PANTHURU PRAFULLA for all purposes. (Ro.No.45763)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



కెనరా బ్యాంక్ Canara Bank | ప్రాంతీయ కార్యాలయం విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్. | బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఇ-వేలం ద్వారా బంగారు ఆభరణములు అమ్మకం
https://bankeauctions.com

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ క్రింది పేర్కొనబడిన ఖాతాదారులు, దిగువ తెలిపిన కెనరా బ్యాంకు మురళీనగర్ బ్రాంచ్‌లో బంగారు నగలు తాకట్టు పెట్టి, ఋణం పొందిన క్రింది ఖాతాదారులు గడువు మీరినను, ఋణములు చెల్లించాల్సిందిగా బ్యాంకు వారు పలుమార్లు కోరినను, వారు తమ బాకీలు చెల్లించలేదు. ఋణము బకాయి అయినందున సదరు బంగారు నగలను https://www.bankeauctions.com ద్వారా 24.03.2026 వ తేదీన ఆన్‌లైన్ ఇ-వేలం వేసి వారి పేరున ఉన్న బకాయిలు జమకట్టుకొనబడును. ఈ ఖాతాదారులలో ఎవరికైనను బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరగా తెలియజేయడమైనది. వేలము వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును మరియు వేలము తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. ఈ దిగువ ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

మురళీనగర్ బ్రాంచ్ (2958), విశాఖపట్నం జిల్లా, ఫోన్: 83310 15617
ధరావత్తు (ఇ.ఎం.డి) సొమ్ము జమచేయవలసిన అకౌంట్ నెం. 209272434, IFSC: CNRB0002958

| | | |
|---|---|---|
| 164044046315 | ఆదారి దీప్తి కుమారి, 39-27-43, గోల్డ్ స్మిత్ లేఅవుట్, మాధవధార ఫుడా కాలనీ, లక్ష్మీ గణపతి గుడి దగ్గర, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530018. | 87 గ్రాములు |

వేలం నియమనిబంధనలు: (1) పై ఖాతాదారులలో ఎవరికైనా మా బ్యాంకు నందు ఇంకనూ అప్పులు వున్నచో, వేలం ద్వారా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును. (2) ఖాతాదారులు సదరు గడువులోగా ఋణం చెల్లించి మీ బంగారు నగలను విడిపించుకోవాలని చివరగా మరొకసారి కోరడమైనది. లేని యెడల తేది.24.03.2026 మంగళవారం రోజున మ॥ 12.00 గం.ల నుండి మ॥ 4.00 గం.ల వరకు https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం వేయబడును. (3) వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 25,000/- ధరావత్తు సొమ్మును తేది 23.03.2026 సా॥ 4 గం.లోపు పైన తెలిపిన సంబంధిత బ్రాంచ్ కలెక్షన్ అకౌంట్ నెం.కు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. (4) వేలంలో పాల్గొన్నవారు పై వస్తువుల విలువ పరిమాణము, నాణ్యత కొరకు ఎటువంటి వివాదములకు బ్యాంకు బాధ్యత వహించదు. (5) హెచ్చుపాటదారుడు మొత్తం పాట సొమ్మును అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. లేనియెడల ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు. (6) ఏకారణం చూపకుండానే వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలిగియున్నవి. (7) మరిన్ని వివరములకు ఫోన్: 83310 15617 సంప్రదించండి మరియు సవివరమైన నియమనిబంధనల కొరకు https://www.bankeauctions.com చూడండి.

తేది: 06.03.2026, ప్రదేశం: విశాఖపట్నం సం/-అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## ఎట్టకేలకు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి భూమి పూజ

### ప్రగడ నాగేశ్వరరావు, పప్పల చలపతిరావు...



ఎలమంచిలి మార్చి 06, ప్రభాతవార్త

పట్టణంలోని పాత జాతీయ రహదారి అన్న క్యాంటీన్ సమీపంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి భూమి పూజ గురువారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పుడు నుండి ఎన్నో పదవులు పొందిన ప్రస్తుతం పదవులు అనుభవిస్తున్న నాయకులకు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ముందుకు వచ్చినందుకు ఎన్టీ రామా రావు అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎలమంచిలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులకు ఎన్టీఆర్ విగ్రహం నెలకొల్పడానికి తీరిక లేకుండా పోయిందని ప్రస్తుతం వారికి ఎన్టీ రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చినందుకు ఎన్టీ రామారావు అభిమానులు అభినందనలు తెలియజేశారు. నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు నేతృత్వంలో భూమి పూజ ను సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పప్పల చలపతిరావు తనవంతుగా లక్ష రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సెక్రెటరీ, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు 50,000, అదేవిధంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సన్యాసినాయుడు 25,000, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్ 30,000, మున్సిపల్ కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ 30,000, విరాళాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ ప్రకాష్ స్కూల్ విద్యార్థులకు చట్టాలపై అవగాహన

పాయకరావుపేట మార్చి 6 ప్రభాతవార్త



పాయకరావుపేట పోలీస్ స్టేషన్లో అనకాపల్లి జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్.ఓ. జి అప్పన్న సూచనలు మేరకు ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా శ్రీ ప్రకాష్ స్కూల్ విద్యార్థులు అందరికీ పాయకరావుపేట పోలీస్ స్టేషన్ ఓపెన్ హౌస్ ప్రోగ్రాం నిమిత్తం, స్టేషన్ రిసెప్షన్ రూమ్, లాకర్ రూమ్స్, ఎస్ హెచ్ ఓ డ్యూటీస్ స్టేషన్ రికార్డ్స్, పిస్టల్ దాని పనితీరు క్రైమ్, ఎగనిస్ట్ ఉమెన్ కేసులు, ఫోక్సో కేసులు భార్యాభర్తల మధ్య గొడవలకు సంబంధించిన కేసుల గురించి విద్యార్థులందరికీ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి నారాయణను కలిసిన కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ...



ఎలమంచిలి, మార్చి 06, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని 23 వ వార్డు కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణతో గత ప్రభుత్వంలో 23వ వార్డు కొక్కిరాపల్లి గ్రామాన్ని నిర్లక్ష్యంతో అభివృద్ధి చేయలేదని, ప్రస్తుతం 23 వార్డులో మౌలిక సదుపాయాలు అభివృద్ధి కోసం మంత్రి నారాయణతో చర్చించినట్లు మజ్జి రామకృష్ణ తెలిపారు. మంత్రి ఇచ్చిన హామీ మేరకు ఈ నెలలో తొలి విడతగా 50 లక్షలు విడుదల చేసి పనులు పూర్తయిన తర్వాత రెండో విడతగా మరో 50 లక్షలు మంజూరు చేస్తామని మంత్రి పేర్కొన్నారని రామకృష్ణ తెలిపారు. 23వ వార్డు ప్రజల తరఫున మంత్రి నారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు.

## స్వచ్ఛ రథం సేవలు సద్వినియోగం చేసుకోండి..



(ఎస్ రాయవరం మార్చి 6, ప్రభాత వార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛ రథం సేవలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని గెద్ద పాలెం. వమ్మవరం గ్రామ పంచాయతీలలో పరిసరాల పరిశుభ్రత. స్వచ్చత సాధన అనే లక్ష్యాలను సాధించేందుకు స్వచ్ఛ రథం ను ప్రజల వద్ద ఉన్న పాత సామాన్లు తీసుకుని వాటి విలువ ఆధారంగా ప్రజలకు అవసరమైన నిత్యావసర సరుకులు షాంపూ. టీ. ఉప్పు.సబ్బులు. బ్రష్ మరియు పేస్ట్ తదితర వాటిని అందించడం జరుగుతుందన్నారు.గెద్ద పాలెం గ్రామ పంచాయతీలో స్వచ్ఛ రథం నుండి అందిస్తున్న సేవలను అయన ప్రజలకు వివరించారు. స్వచ్ఛ రథం నుండి సరుకులు కొనుగోలు చేసిన సర్పంచ్ తన్నీరు ఏరకయ్య.ఉప సర్పంచ్ సత్తిబాబు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శివాగణేష్.. జాన్సీ రాణి.స్థానిక నాయకులు రవి శంకర్.శ్రీను. జోగా రావు. సూరిబాబు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణకు స్టాప్ బోర్డులు ఏర్పాటు

అనకాపల్లి మార్చి 6 :(ప్రభాత వార్త)



జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తుహిన్ సిన్హా, అనకాపల్లి డి.ఎస్.పి ఎం శ్రావణి ఆదేశాల మేరకు, అనకాపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవ సందర్భంగా ముఖ్యమైన ప్రజా ప్రతినిధులు, అధికారులు భక్తుల రద్దీ నిమిత్తం గుడికి వెళ్లే అన్ని మార్గాల వద్ద ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా స్టాప్ బోర్డుల ద్వారా అన్ని మార్గాలను నియంత్రిస్తూ అన్ని వాహనాలకు తగిన పార్కింగ్ ను ఏర్పాటు చేశారు. ఈ పండగ సందర్భంగా 50 స్టాఫ్ బోర్డులను నాగార్జున సిమెంట్ కంపెనీ సంస్థ శుక్రవారం అందజేశారు. ఈ పండుగ సందర్భంగా ఎక్కడ ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం జరగకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు ట్రాఫిక్ సిఐ వెంకటనారాయణ తెలిపారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం



నర్సీపట్నం,మార్చి 06,ప్రభాతవార్త

నర్సీపట్నం సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం వద్ద శుక్రవారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రి సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంపు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ సిబ్బంది, పోలీస్ కుటుంబాల మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే డివిజన్ పరిధిలోని ఎస్సైలతో పాటు పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర డిజిపి హరిష్ కుమార్ గుప్తా, రేంజ్ ఐజీ గోపినాధ్ జెట్టి, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఉత్తర్వుల మేరకు ఈ హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో ముగ్గురు స్పెషలిస్ట్ డాక్టర్లు వైద్య సేవలు అందించారన్నారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉండి మెరుగైన చికిత్స అందించడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉ oదన్నారు. అలాగే ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంకు విశేష స్పందన వచ్చిందన్నారు. పోలీసులతో పాటు యువత, స్థానికులు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ షేక్ గఫూర్, రూరల్ సీఐ ఎల్.రేవతమ్మ, డివిజనల్ పరిధిలోని ఎస్సైలు, వైద్య సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబును సత్కరించిన కొణతాల

అనకాపల్లి,మార్చి6 (ప్రభాత వార్త)

అనకాపల్లి జిల్లా అబివృద్ధి సమీక్షా సమావేశం అమరావతిలో సి ఎం చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబుకు వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని బహూకరించి మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సత్కరించారు. శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, జిల్లా ఇన్ చార్జి మంత్రి కొల్లు రవీంద్ర,జిల్లా మంత్రి వంగలపూడి అనిత , అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సి ఎం రమేష్ ,మాజీ మంత్రి మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యన్నారాయణ మూర్తి, ఎమ్మెల్యేలు సుందరపు విజయ్ కుమార్,పంచకర్ల రమేష్ బాబు ,కె ఎస్ ఎన్ రాజు తదితరులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

## పేకాట శిబిరాలపై పోలీసులు దాడులు.. కేసులు నమోదు..నగదు స్వాధీనం



ఎస్ రాయవరం మార్చి 6 ప్రభాత వార్త

మండలంలో కోనవాని పాలెం గ్రామ శివారు ప్రాంతంలో పేకాట శిబిరంపై నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ మరియు ఎస్.రాయవరం ఎస్ ఐ విభీషణ రావు ఆధ్వర్యంలో పోలీసు బృందం దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 12,300 నగదును స్వాధీనం చేసుకున్న మన్నారు . అలాగే ధర్మవరం గ్రామంలో సాయంత్రం అందిన మరొక సమాచారం తో ఎస్.ఐ విభీషణ రావు ఆధ్వర్యంలో కలిసి దాడులు నిర్వహించారు. జూదం ఆడుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 4,300 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా. ఎస్ ఐ విభేషణరావు మాట్లాడుతూ.. మండల పరిధిలో ఎక్కడైనా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు, జూదం, కోడి పందేములు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని అయన కోరారు. సిఐ రామకృష్ణ సిబ్బందిని అభినందించారు.

## మహిళా సాధికారతపై అవగాహన

### నెహ్రూ చౌక్ వద్ద విద్యార్థుల 'ఫ్లాష్ మాబ్'

అనకాపల్లి మార్చి 6 ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని, మహిళల రక్షణ, సాధికారతపై అవగాహన కల్పించేందుకు అనకాపల్లి పట్టణ పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పర్యవేక్షణలో, దాడి వీరు నాయుడు డిగ్రీ కళాశాల విద్యార్థులు స్థానిక నెహ్రూ చౌక్ వద్ద నిర్వహించిన ఫ్లాష్ మాబ్ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. మహిళా రక్షణ సాధికారత అనే ఇతివృత్తంతో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, ప్రదర్శనలు ప్రజల్లో ఆలోచనను రేకెత్తించాయి. ఈ కార్యక్రమంలో అనకాపల్లి టౌన్ సీఐ ప్రేమ్ కుమార్, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ నీలిమ, పోలీస్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## కసింకోట పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం :కసింకోట సీఐ అల్లుస్వామి నాయుడు



కశింకోట, మార్చి 6, ప్రభాతవార్త;

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. సిఐ అల్లు స్వామినాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళల భద్రత, చట్టపరమైన హక్కులు, సైబర్ నేరాల నివారణ, డ్రగ్ దుర్వినియోగం నివారణ వంటి ముఖ్య అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వేచ్ఛగా తెలియజేయాలని సిఐ అల్లు స్వామి నాయుడు సూచించారు. మహిళలకు సంబంధించిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను కూడా వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు తమ సమస్యలను పోలీసులతో నేరుగా పంచుకునే అవకాశం లభించిందని పాల్గొన్న మహిళలు తెలిపారు. మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో ముద్దాయి అరెస్టు : సీఐ అల్లు స్వామినాయుడు వెల్లడి

కశింకోట, మార్చి 6, ప్రభాతవార్త;



దొంగతనం కేసులో పరారీ లో ఉన్న ముద్దాయిను అరెస్ట్ చేసినట్లు కసంకోట సేవే అల్లు అల్లు స్వామినాయుడు తెలిపారు. ఇటీవల మండలంలోని బయ్యవరంలో శ్రీలక్ష్మి ఏజెన్సీలో జరిగిన దొంగతనం పై ధర్మ రెడ్డి దిలీప్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై పి. మనోజ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారని తెలిపారు. సిఐ అల్లుడు సోమనాయుడు సూచనల మేరకు సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి, సీసీ ఫుటేజ్, టెక్నికల్ డాటా ఆధారంగా ముద్దాయి బత్తిన సమాచారం అలియాస్ పండు ఇంకా గుర్తించినట్లు తెలిపారు. ముద్దాయి శుక్రవారం కసింకోట బస్ స్టేషన్లో తిరుగుతుండగా ఎస్సై కే.లక్ష్మణరావు సిబ్బంది డి. గోపి, బి శ్రీనివాసరావు, బి. మహేశ్వరరావు, కలసి అరెస్టు చేసినట్లు తెలిపారు. మధ్య వద్ద నుండి 65000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముద్దాయి నుండి లోతుగా సమాచారం రాబట్టుటకు విచారణ చేస్తున్నట్లు తెలిపారు. ముద్దాయిని రిమాండ్ కి పంపినట్లు తెలిపారు.

## టాలెంట్ టెస్ట్‌లో స్టేట్ 1వ ర్యాంక్ సాధించిన కుసుమ



(ఎస్ రాయవరం మార్చి 6 ప్రభాతవార్త)

మండల కేంద్రమైన ఎస్ రాయవరం గ్రామంలో వినయ్ ఇంగ్లీష్ మీడియం స్కూలులో ఎస్. రాయవరం గ్రామం కు చెందిన 5వ తరగతి విద్యార్థిని జి. కుసుమ గోదావరి హిందీ టాలెంట్ టెస్ట్‌లో స్టేట్ 1వ ర్యాంక్ సాధించి పాఠశాలకు గర్వ కారణంగా నిలిచిందని పాఠశాల కరస్పాండెంట్ బత్తుల శ్రీనివాసరావు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు గ్రామం కు మంచి పేరు తీసుకురావాలన్నారు. కుసుమ సాధించిన ఈ ఘన విజయానికి పాఠశాల ప్రిన్సిపాల్ వి. అప్పారావు, ప్రైమరీ ఇంచార్జి డి. భవాని. హిందీ పండిట్ పి. శ్యామ్.హై స్కూల్ ఇంచార్జి కొలగాని వరప్రసాద్ అభినందించారు.

## ఘనంగా శ్రీకృష్ణుడి విగ్రహ ప్రతిష్ట..

### భక్తులను ఆకట్టుకున్న ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు.. కార్యక్రమంలో పాల్గొన్న పప్పల చలపతిరావు

ఎలమంచిలి మార్చి 06, ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలో గల పెద్దగొల్లలపాలెం గ్రామంలో శ్రీ కృష్ణభగవాను ని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఉదయం నుంచి వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి శుభ మహూర్తాన శ్రీకృష్ణుడు విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామస్తుల ఆరాధ్యదైవమైన శ్రీ కృష్ణభగవానుడిని స్థానికులే కాకుండా సమీప గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో దర్శించి పూజలు చేశారు. తమ మొక్కులు చెల్లించుక ఉన్నారు. పలువురు నాయకులు స్వామివారిని దర్శించి పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం స్వామివారి ఆలయం ప్రాంగణంలో భారీ అన్నసమారాధన కార్యక్రమం ను నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామివారి ఆలయం ఆవరణలో నిర్వహించి పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యుత్ అలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## కెమికల్ టాంకర్‌లో సర్వీసింగ్ సమయంలో ముగ్గురికి అశ్వస్థత



(ఎస్ రాయవరం మార్చి 6 ప్రభాత వార్త)

హైదరాబాద్ హెట్రో డ్రగ్స్ కంపెనీ నుండి నక్కపల్లిలో గల పెట్రో యూనిట్‌కు ఎండిసి అనే కెమికల్ ను తరలిస్తున్న టాంకర్ కారణంగా ముగ్గురు అశ్వస్థకు గురయ్యారు. శుక్రవారం సాయంత్రం ట్యాంకర్లో కెమికల్ ను దింపిన తర్వాత గోకులపాడు సమీపంలో ఉన్న వాటర్ సర్వీస్ సెంటర్ వద్ద ట్యాంకు క్లీనింగ్ చేస్తుండగా ఈ ఘోర ప్రమాదం జరిగింది. టాంకర్ డ్రైవర్ ఎలమంచిలి తాతారావు ట్యాంకర్ క్లీన్ చేస్తూ లోపల భాగం క్లీన్ చేయడానికి బీహార్ కు చెందిన ఎం.బి సాహెబ్ అను వ్యక్తి దిగి ఊపిరి ఆడకుండా ఉండడం గమనించి వాటర్ సర్వీసింగ్ సెంటర్ యజమాని అయిన పాకలపాటి బుచ్చి వెంకట శివమురళిరాజులోనికి దిగడం జరిగింది.ఎండి సాహెబ్ ను బయటకు పంపించిన తర్వాత, మురళిరాజు స్పృహతప్పి పడిపోవడం జరిగింది. ఇది గమనించిన మూడో వ్యక్తి అయిన ఎం.బి ఫరియాజ్ కూడా లోనుకు దిగి స్పృహ కోల్పోయి పడిపోవడం జరిగింది సమాచారం అందిన వెంటనే నేను నక్కపల్లి సిఐ రామకృష్ణ ఘటన స్థానానికి చేరుకొని సుమారు 45 నిమిషములు అనేక విధములుగా ప్రయత్నించి ఫైర్ మరియు సిసిఎల్ కంపెనీలో టెక్నీషియన్ గా పనిచేస్తున్న శివాజీ అని వ్యక్తి సహాయంతో ట్యాంకర్ లోపల స్పృహ కోల్పోయిన ఇద్దరు వ్యక్తులను రోప్ సహాయంతో బయటకు తీసి వైద్యం నిమిత్తం నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ప్రస్తుతం వీరు నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నారు. ఈ సహాయక చర్యల్లో ఎస్సై విభీషణరావు. నక్కపల్లి ఫైర్ సిబ్బంది. ధర్మవరం సిసిఎల్ టెక్నీషియన్ మరియు సిబ్బంది.సిపిఎం నేత అప్పలరాజు. సుంకర శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## నక్కపల్లి సర్కిల్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్‌కు స్పందన



(నక్కపల్లి, ప్రభాతవార్త)

అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం నక్కపల్లి సర్కిల్ పోలీస్ స్టేషన్ లో సీఐ జూ రెడ్డి మురళి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, జడ్పీ హైస్కూల్ గర్ల్స్ విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది .సదరు ఓపెన్ హౌస్‌లో భాగంగా పోలీస్ స్టేషన్ యొక్క పని తీరు,రిషిప్షన్ పనితీరు, పోలీస్ స్టేషన్ లో రికార్డులు, లాకప్, ఆయుధాలు వినియోగం,క్రైమ్ ప్రాపర్టీ, డ్రోన్, డ్రంక్ అండ్ డ్రైవ్ మిషన్ వినియోగం, ట్రాఫిక్ నిర్వహణ,బందోబస్ట్ మొదలగు పోలీస్ వారు ప్రతి రోజు చేసే రోజు వారి కార్యాకలాపాలు ఎస్సైలు మల్లేశ్వరరావు, సాహిబా అంజుమ్ లు తెలియజేశారు.

## జోగులపుట్టు గ్రామంలో రీ-సర్వే ప్రక్రియ విజయవంతం

### రెవిన్యూ డివిజనల్ అధికారి ఎంవిఎస్ లోకేశ్వర రావు

హుకుంపేట, మార్చి 06,ప్రభాత వార్త



హుకుంపేట మండల పరిధిలోని ములియాపుట్టు పంచాయతీలో శుక్రవారం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జోగులపుట్టు గ్రామంలో రీ-సర్వే ప్రక్రియ విజయ వంతంగా పూర్తయిన నేపథ్యంలో, ప్రభుత్వం జారీ చేసిన కొత్త పాసు పుస్తకాలను రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం వి ఎస్ లోకేశ్వర రావు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. రీ-సర్వే అనంతరం ఖచ్చితమైన కొలతలతో, ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన 41 పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల భూములకు భద్రత కల్పించడమే లక్ష్యంగా రీ-సర్వే నిర్వహించి, రాజముద్రతో కూడిన అధికారిక పత్రాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ పుస్తకాల వల్ల రైతులకు బ్యాంకు రుణాలు పొందడంలోనూ, భూ వివాదాల పరిష్కారంలోనూ ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. తమ చేతుల్లోకి అధికారిక పాసు పుస్తకాలు రావడంతో జోగులపుట్టు గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డ శ్యామ్ మరియు గ్రామ సర్పంచ్ తదితర స్థానిక నాయకులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి..

### సమస్యల పరిష్కారానికి అధికారుల చొరవ చూపించండి..పిజిఆర్ఎస్‌కు 54 అర్జీలు..అందులో రెవెన్యూ క్లినిక్ కు 13 అర్జీలు ..అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్

పాడేరు,మార్చి6,ప్రభాతవార్త:



పాడేరుసమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం నిర్వహిం చిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 54, రెవెన్యూ క్లినిక్ కు 13 వినతులు వచ్చాయని అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ తెలిపారు.ఈ వినతుల స్వీకారణలో పాడేరు ఇంచార్జ్ ఆర్డీవో ఎమ్ వివిఎస్ లోకేశ్వరరావు, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ బి. నీలకంఠం రావు, సంయుక్తంగా వివిధ మండలాల, గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారు లకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ సంబంధిత భూ సమస్యలను తక్షణమే పరిష్కరించుటకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నందు ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ ని నిర్వహించడం జరుగుతుందని మండల రెవెన్యూ అధికారులు, డిప్యూటీ తాసిల్దారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు,సర్వేయర్లు,విలేజి రెవెన్యూ ఆఫీసర్లు సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉంటారని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ఫిర్యాదులను స్వీకరించడం, పరిష్కరించడం జరుగుతుందని కొన్ని రకాల ఫిర్యాదులను తక్షణమే పరిష్క రించడం, పరిష్కరం కానీ ఫిర్యాదులను ఎంత గడువు గడువులోగా పరిష్కరిస్తారో తెలియజేయడం జరుగు తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయా మండల పరిధిలో గల భూ సంబంధిత, ఇతర సమస్యలను మండల స్థాయిలో పరిష్కార దిశగా చూడాలని సూచించారు.అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి, అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానిక మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ ను సంప్రదించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని అర్జీదారులకు అసిస్టెంట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ పిబికె పరిమళ, డిఆర్ డిఎ పిడి వి.మురళి, భూగర్భ జల వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి. శ్రీనివాస రావు, జిల్లా వ్యవసా యాధికారి ఎస్ బి ఎస్ నంద్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఆర్.వి. రమణా రావు, స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు కార్యాలయాల నోడల్ ఆఫీసర్ పి ఎస్ కుమార్, డిపివో కె.పి. చంద్ర శేఖర్ , డివిజనల్ డెవలప్మెంట్ అధికారి ఎ .జయప్రకాష్, జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఝాన్సీ రామ్ పడాల్, ఆర్ డ బ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, పలువురు తాహాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 10న ఏపీటిఎఫ్ ధర్నా

పాడేరు,మార్చి6,ప్రభాతవార్త:



ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల10వ తేదీన ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఏపీటిఎఫ్ ధర్నాను విజయవంతం చేయాలని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద వేదికగా ఏపీటిఎఫ్ తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రావుల.జగన్ మోహనరావు కోరారు.ధర్నాలో పాల్గొనేందుకు శుక్రవారం జిల్లా నుంచి ఉపాధ్యాయులు బయలు దేరి వెళ్ళారు.జిల్లా అధ్యక్షులు రావుల జగన్ మోహన్ రావు మాట్లాడుతూ 2010 తరువాత నియమించబడిన ఉపాధ్యాయులకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) ప్రభుత్వం తప్పనిసరి చేసింది. కానీ 1994 నుండి 2010 వరకు నియమించబడిన ఉపాధ్యాయులు కూడా టెట్ పాస్ అవ్వాలని ఈమధ్య సుప్రీంకోర్టు తీర్పునివ్వడం జరిగింది. దీనిపై 1994 నుండి 2010 వరకు నియమించబడిన ఉపాధ్యాయులను టిఈటి నుండి మినహాయించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ ఈనెల 10వ తేదీన ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం కూడా దీనిపై పునర్ ఆలోచించి 1994 నుండి 2010 వరకు నియమించబడిన ఉపాధ్యాయులను టిఈటి నుండి మినహాయించాలని ఎపీటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి బి.వెంకట పతిరాజు డిమాండ్ చేశారు. ఈ ధర్నాకి అనకాపల్లి ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వై.. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎస్. దుర్గాప్రసాద్, విశాఖ జిల్లా అధ్యక్షులు కరుణాకర్, ప్రధాన కార్యదర్శి టి. రామకృష్ణ, అల్లూరి సీతారామరాజు జిల్లా ఏపీటీఎఫ్ అధ్యక్షులు రావుల జగన్ మోహన రావు జిల్లా ఉపాధ్యక్షులు శెట్టి.శాంతకుమారి సుమారు 70 మంది ఏపీటీఫ్ కార్యకర్తలు విశాఖపట్నం నుంచి బయలుదేరారు.

## అమ్మవారి భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు

పాడేరు,మార్చి6,ప్రభాతవార్త:

గిరిజన ఆరాధ్య దైవం కోరికలు తీర్చే కొంగుబంగారం పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ వారి ఆలయంలో ఎమ్మెల్యే, ఆలయ కమిటీ చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు శుక్రవారం పాడేరు సుంద్రుపుట్టు వాస్తవ్యులు దన్నేటి పలాసి రాము భారతి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారి ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ పంచాయతీ సర్పంచ్ వర్తన పిన్నయ్య దొర, మాజీ ఎంపీపీ వర్తన ముత్యాలమ్మ దంపతులు ధర్నాటి పలాస సురేష్, కుమార్,చింతాడ గోపాల్, దన్నేటి పలాసి రమేష్, వాసు వారి చేతులు మీదగా అన్నప్రసాద కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమశీలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు ఆలయ కమిటీ సభ్యులు చల్లా రామకృష్ణ,బోనంగి వెంకటరమణ, కిల్లు చంద్రమోహన్ కుమార్ నాయుడు, కొణతాల సతీష్, గూడపు సూర్య ప్రకాష్,బి.హరిబాబు, లకే రత్నబాయి, పలాసి రమణమ్మ, రిటైర్డ్ ఉద్యోగస్తులు కురస లక్ష్మయ్య, నవీన్, మోద స్వరూప, ఆలయ కమిటీ గుమస్తా ఈ. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో పి.ఆర్.టి.యూ.సభ్యత్వ నమోదు

(నక్కపల్లి,ప్రభాతవార్త)



మండలంలో గురువారం పలుపాఠశాలల్లో పి.ఆర్.టి.యూ సభ్యత్వనమోదుకార్యక్రమం జిల్లా అధ్యక్షుడు గోపీనాథ్ ఆదేశాలమేరకు మండలశాఖ పి ఆర్.టి.యూ అధ్యక్ష కార్యదర్శులు టి.వి.రమణ, ప్రగడ శివాజీల ఆధ్వర్యంలో చేపట్టారు.రెండవరోజు చేపట్టిన ఈ కార్యక్రమం లో పెదబోదుగల్లం,నక్కపల్లి, ఉపమాక, నరసాపురం రాజయ్యపేట తదితర పాఠశాలలో ఉత్సాహంగా చేపట్టడం జరిగిందని వారు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు అడిగిన సమస్యలను జిల్లా,రాష్ట్రప్రతినిధులకు తెలియజేసి వీలయినంతత్వరగా సమస్యలను పరిష్కరించడానికి కృషిచేస్తామని వారు తెలిపారు.సమస్యలు ఉంటే నేరుగా తమకు తెలియజేయాలని వెంటనే పరిష్కరించడానికి తమ సంఘం ముందే ఉంటుందని వారు తెలిపారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో యూనియన్ సభ్యులు వెలగా శేఖర్, సి.హెచ్.ప్రసాద్,రవి,నాగేశ్వరరావు, సుబ్బారావు,సి.హెచ్.శ్రీను, పి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో సిసి రోడ్లులకు శంకుస్థాపన

(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)



రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు ద్వారా మండలంలోని నెల్లిపూడిలో సర్పంచ్ కొలుకులూరి సురేష్ వర్మ నాయకత్వంలో పలు వీధిలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. గురువారం ఈ రహదారి పనులకు నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు చేతుల మీదుగా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురేష్ వర్మ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సత్యనారాయణ ,శ్రీనివాసరావు, అప్పలరాజు ,గూడూరు సింహాద్రి తదితరులు ఉన్నారు.

## గృహ నిర్మాణాలకు భూమి పూజ

(నక్కపల్లి ,ప్రభాతవార్త)



మండలంలోని పెద్ద బోదిగల్లం సమీపంలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా నిర్వాసితుల కాలనీకి సంబంధించిన నిర్వాసితుల గృహ నిర్మాణాలకు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ చేతుల మీదుగా గురువారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచ్ ,ఎంపీటీసీలు గంట తిరుపతిరావు, గొర్ల గోవిందు, తల్లా భార్గవ్, అల్లాడ కొండబాబు తోపాటు పలువురున్నారు.

## విద్యార్థులకు బిగ్ హెల్ప్ సహాయం

(నక్కపల్లి, ప్రభాతవార్త)




మండలంలోని గొడిచెర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలోని తల్లిదండ్రులు లేని 15మంది విద్యార్థులకు నెల నెల ఇచ్చే నిత్యావసర వస్తువులు విద్యా సామాగ్రి ప్రధానోపాధ్యాయులు సత్యకుమార్, ఉపాధ్యాయ సిబ్బందితో పంపిణీ చేశారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సత్యకుమార్ మాట్లాడుతూ ఇటువంటి అవకాసాన్ని పిల్లలు వినియోగించుకోవాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ లోవకృష్ణ, అవార్డు డైరెక్టర్ నాగార్జున, పీడీ నర్సింగ్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పదో తేదీన వేంపాడు ఉచిత మెగా వైద్య శిబిరం

నక్కపల్లి, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు గ్రామం పి- ఫోర్ గ్రామంగా ఎంపిక కావడంతో మార్చి పదో తేదీ మంగళవారం ఉదయం 9 గంటల నుంచి ఉషా ప్రైమ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గంలోని నక్కపల్లి మండలం వేంపాడు గ్రామం లో రైతు భరోసా కేంద్రం వద్ద ఈ కార్యక్రమంలో భాగంగా ఉషా ప్రైమ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని మార్గదర్శి చిలుకూరి అవినాష్ సహకారంతో నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, న్యూరాలజీ, పల్మనాలజీ తదితర విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించనున్నారు. ఈసీజీ స్పైరోమెట్రీ, యూరిక్ యాసిడ్, బీపీ, షుగర్ పరీక్షలు వంటి పలు వైద్య పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహించబడనున్నాయి. వైద్య పరీక్షలతో పాటు అవసరమైన మందులు కూడా ఉచితంగా అందజేయనున్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య పరీక్షలు చేయించుకోవాలని మోరంపూడి జయరాం కోరారు.

## పోలీస్ స్టేషన్ పనితీరు చట్టాలపై విద్యార్థులకు అవగాహన

ఎలమంచిలి, మార్చి06, ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా పట్టణ పోలీస్ స్టేషన్లో ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలోనే విద్యార్థులకు పోలీస్ వ్యవస్థపై అవగాహన కార్యక్రమాన్ని పట్టణ ఎస్సై సావిత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సావిత్రి విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరు, చట్టాలపై ఉన్న అవగాహన గురించి వివరించారు. పోలీస్ స్టేషన్ అనేది కేవలం నేరస్తులను శిక్షించే చోటు మాత్రమే కాదని ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే భరోసా కేంద్రం అని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్లో ఉండే వివిధ విభాగాలు, ఫిర్యాదులు ఎలా చేయాలి, మహిళా హెల్ప్ డిస్క్ ప్రాధాన్యతను విద్యార్థులకు ప్రత్యక్షంగా వివరించారు. ఆపద సమయంలో బాలికలు భయపడకుండా పోలీసులు సహాయం ఎలా పొందాలో వివరించారు. ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్స్, వంటి వాటి పట్ల చట్టాలపై



అవగాహన ఉండాలని సూచించారు. బాలికలు ఆత్మవిశ్వాసంతో ఉండాలని, ఏదైనా సమస్య ఎదురైతే ధైర్యంగా పోలీసులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలిక ఉన్నత పాఠశాల, సెయింట్ మేరీ స్కూల్ విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తమ సందేహాలను ఎస్ఐ సావిత్రి ఓపిగ్గా సమాధానాలు ఇచ్చారు. అనంతరం పోలీస్ స్టేషన్ లోని లాకప్, ఆయుధాల గది, రికార్డు రూములను సందర్శించారు. పెస్టల్ ను ఉపయోగిస్తారు ప్రాక్టికల్ గా చూపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఏఎస్ఐ చల్లారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మున్సిపల్ జనరల్ సెక్రెటరీగా అర్రెపు నాగ త్రినాధ్ ఈశ్వర గుప్తా

ఎలమంచిలి, మార్చి 06, ప్రభాతవార్త



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర మున్సిపల్ జనరల్ సెక్రెటరీగా అర్రెపు నాగ త్రినాథ్ ఈశ్వర్ గుప్తాను నియమించారు. ఈ సందర్భంగా గుప్త మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి, నియోజకవర్గం కరణం ధర్మశ్రీ,మాజీ శాసనసభ్యులు యు వి రమణ మూర్తి రాజు (కన్నబాబు) మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, స్థానిక పార్టీ నాయకులకు కార్యకర్తలకు కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నీ ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## నూకాంబిక ఆలయంలో కలశ స్థాపనకు ప్రత్యేక పూజలు

అనకాపల్లి మార్చి 6 (ప్రభాత వార్త)



ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి పండగ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొంది శ్రీ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ కలశ స్థాపన, ప్రతిష్ట మహోత్సవం లో భాగంగా మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం నూతన ప్రధాని ఆలయ మండపంలో విఘ్నేశ్వర పూజ, భగవతి పుణ్యాహ వచనము, రుత్విక్ వరుణ, రక్ష సూత్రధారణ, దీక్షాధారణ, అగ్ని ప్రతిష్ట నిరాజనం మంత్రపుష్పం, వేద పారాయణం,మృత్సం గ్రహణం, అంకురార్పణ, హోమ కార్యక్రమాలు, దేవతా హ్వానం, జలాధి వాసనం పూజ కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దేవదాయ ధర్మాదాయ శాఖ ఆర్ జే సి వేంద్ర తినాదరావు, దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎం సుజాత ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్,జిల్లా సహాయ కమిషనర్ కెవిఎల్ సుధారాణి, విరాళాలు దాతలు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్ కుమార్, దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్ కుమార్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు , మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెల్లవారుజామున మంచు వర్షం..

### ఉదయం నుండి ఎండ తీవ్రతకు అల్లాడుతున్న ప్రజలు...

ఎలమంచిలి ,మార్చ్ 06, ప్రభాతవార్త:



కాలం విచిత్రంగా ఉంది. తెల్లవారుజామున మంచు వర్షంలో కురుస్తూ చల్లటి వాతావరణం ఒక ప్రక్క ఉదయం 9 గంటల నుండి సూర్య భగవానుడు ప్రతాపంతో ఎండ తీవ్రతకు అల్లాడుతున్న ప్రజలు. వాతావరణంలోని మార్పులతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఒకపక్క పొగ మంచు మరోపక్క ఎండ తీవ్రతకు ముఖ్యంగా వయసు పైబడిన ఇబ్బందులకు గురవుతున్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

అనకాపల్లి మార్చి 6 (ప్రభాత వార్త)



విద్యార్థిని విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని మహిళ పోలీస్ స్టేషన్ డీఎస్పి శ్రీనివాసులు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని, ఆంధ్ర ప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పర్యవేక్షణలో మహిళా సాధికారత , రక్షణే ధ్యేయంగా అనకాపల్లి జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో విద్యార్థినీ విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి మహిళా పోలీస్ స్టేషన్ లో డీఎస్పీ ఈ.శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు నీలిమ, సతీష్, ఎస్సై శకుంతల సిబ్బంది గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులకు వివిధ రకాల ఆయుధాలను ప్రదర్శించి, వాటి పనితీరును వివరించారు. మహిళా పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుల పట్ల పోలీసులు తీసుకునే చర్యలు, మహిళా చట్టాలపై విద్యార్థులకు లోతైన అవగాహన కల్పించారు. మహిళా భద్రతకు సంబంధించిన రాజ్యాంగ పరమైన హక్కులు, శక్తి యాప్, డయల్ 112, ఉమెన్ హెల్ప్ లైన్ (1090) వినియోగంపై వివరించారు. స్టేషన్ రికార్డులు, లాకప్‌లు, సీసీటీవీ సర్వైలెన్స్ మరియు 112 ట్యాబ్‌ల పనితీరును విద్యార్థులకు చూపించారు. అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పోలీసుల పట్ల ఉన్న భయం తొలగిందని, చట్టాలపై అవగాహన పెరిగిందని అధికారులు తెలిపారు. మహిళలు, బాలికలు ఆపద సమయంలో భయం లేకుండా పోలీసులను ఆశ్రయించాలని ఈ సందర్భంగా అధికారులు పిలుపునిచ్చారు.

## వ్యవసాయానికి సాంకేతికత జోడించాలి - నియోజక వర్గ ప్రత్యేక అధికారిని" సచ్చితాదేవి"

(నక్కపల్లి ,ప్రభాతవార్త)



మండలంలోని వెలుగు కార్యాలయంలో ప్రధాన మంత్రి వికసిత భారతం లక్ష్యంతో వ్యవసాయం రంగంలో కృత్రిమ మేధస్సు, డిజిటల్ మౌలిక సదుపాయాలు కల్పన ప్రారంభోత్సవం లైవ్ టెలికాస్ట్ కు నియోజక వర్గ ప్రత్యేక అధికారిని సచ్చితాదేవి హాజరైనారు. ఆమె మాట్లాడుతూ దళారీ వ్యవస్థని నియంత్రిస్తూ, వ్యవసాయానికి సాంకేతికత జోడించాలని, ఈ విషయాన్ని రైతులకు తెలియపరచి ప్రోత్సహించాలని కోరారు. భారత్ విస్తార్ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫర్ అగ్రికల్చర్ భారత ప్రభుత్వం రైతులకు సాంకేతిక సేవలు అందించేందుకు డిజిటల్ వ్యవసాయ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుందన్నారు . ఇది ప్రధానంగా డిజిటల్ వ్యవసాయంలో భాగం దీని ముఖ్య ఉద్దేశ్యం రైతులకు ఇంటర్నెట్, డేటా, మొబైల్ యాప్స్ ద్వారా వ్యవసాయ సమాచారం అందించడంఇందులో ప్రధాన అంశాలు ..రైతుల డిజిటల్ డేటాబేస్ తయారు చేయడం ద్వారా రైతు సమాచారం, భూమి వివరాలు, పంట సమాచారం కలపడం..వాతావరణ సమాచారం, పంట సలహాలు మొబైల్ ద్వారా అందించడం.. డ్రోన్స్, శాటిలైట్ వంటి టెక్నాలజీ వినియోగం ఉంటుందన్నారు. దీని ద్వారా రైతులకు లాభాలు, పంటల గురించి సరైన సలహాలు, మార్కెట్ ధరల సమాచారం, ప్రభుత్వ పథకాలు సులభంగా పొందడం, బీమా క్లెయిమ్స్ త్వరగా పొందడం, డిజిటల్ టెక్నాలజీ ద్వారా రైతులకు సమాచారం, సేవలు, ప్రభుత్వ పథకాలు సులభంగా చేరే విధంగా చేయడం ఈ కార్యక్రమం లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమం లో పాయకరావుపేట సహాయ సంచాలకులు కె. ఉమా ప్రసాద్, ఏ పి ఎం శ్రీనివాస్, ఏ ఈ ఓ లు శ్రీనివాస్,సాయి, రైతులు, సహజ వ్యవసాయం సిబ్బంది, వెలుగు సిబ్బంది హాజరు అయ్యారు.

## అంకితభావంతో పనిచేసిన ప్రతి ఉద్యోగికి ప్రజల్లో మంచి గుర్తింపు ఉంటుంది

### డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ

(ఎస్ రాయవరం ప్రభాతవార్త



మండల కేంద్రమైన ఎస్ రాయవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల పరిషత్ కార్యాలయంలో ఏవోగా పదోన్నతి పొందిన రమేష్ బాబుని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శగా అయన అందించిన సేవలను కొనియాడారు. అనంతరం వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు మాట్లాడుతూ.. అయన గ్రామంలో ఎన్నో సేవలను అందించి ప్రజలతోను అధికారులతో మన్ననలు పొందారన్నారు. మన మండల పరిషత్ కార్యాలయం లోనే పదోన్నత రావడం మన అదృష్టమని ఇప్పుడు కూడా ఆయన సేవలను మనం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆయన ఎన్నో ఉన్నత పదవులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూపతి అప్పారావు. కొణతాల శ్రీనివాసరావు. సోమిరెడ్డి రాజు. పంచాయతీ కార్యదర్శిలు ప్రసాదు. శ్రీనివాసరావు వార్డ్ మెంబర్స్. పంచాయతీ అప్పలరాజు. సిబ్బంది పాల్గొన్నారు.

## వివోఏలు లక్ష్యాలకు చేరుకోవాలి: డిఆర్డిఏ పిడి

(నక్కపల్లి ,ప్రభాతవార్త )



మండలం లోని వెలుగు కార్యాలయం లో శుక్రవారం వివోఏలకు ఇచ్చిన లక్ష్యాలను చేరుకోవాలని డిఆర్డిఏ పిడి సచాదేవి సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం విషయంలో ప్రభుత్వం అందించే తోడ్పాటు వివరించారు.జీరో కరెంట్ బిల్లులు విషయమై పూర్తి స్థాయిలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్కో ఎస్సీ ప్రసాద్ పూర్తిస్థాయిలో వివరాలను తెలియజేశారు. సూర్యఘర్ వేసుకున్న లబ్దిదారు లకు గీతా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రసాద్, రాజశేఖర్ , ఏపిఎం శ్రీనివాస్ లు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ నూకాంబిక, మరిడిమాంబ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

ఎస్ రాయవరం ప్రభాతవార్త



మండలంలో పెద్ద గుమ్మలూరు గ్రామంలో గ్రామ దేవతలు శ్రీశ్రీశ్రీ నూకాంబిక, మరిడిమాంబ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం నుండి మండప పునః పూజలు మూలమంత్ర సహిత కళాన్యాస హోమములు విగ్రహ ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట శిఖర ప్రతిష్ట.పండితులు ఆధ్వర్యంలో నిర్వహించారు. పరిసర గ్రామాలలో నుండి భారీ సంఖ్యలో భక్తులు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని గ్రామదేవతలు నూకాంబిక అమ్మవారు మరిడి మాంబ అమ్మవార్లను దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదం స్వీకరించారు. ఆలయ చైర్మన్ మాజీ ఎంపీపీ ఏజర్ల వినోద్ రాజు వెలగా శ్రీను కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా కల్వర్టు..

### ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోని మున్సిపల్ అధికారులు...

ఎలమంచిలి, మార్చి 06, ప్రభాతవార్త:



పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో కల్వర్టు ప్రమాదకరంగా ఉందంటూ మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోలేదంటూ ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు. కల్వర్టు దగ్గర ఇప్పటికే పలువురు ద్విచక్ర వాహనంపై వెళ్తూ పడిన సంఘటన కూడా ఉన్నాయంటూ వారు తెలుపుతున్నారు. ఇదే విషయంపై మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయ సిబ్బంది వద్ద ప్రస్తావించగా ఇప్పటికే అధికారుల వద్దకు తీసుకువెళ్లామని వారు చెయ్యకపోతే తామేం చేస్తామంటూ వాపోతున్నారు. దీనిపై మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు స్పందించి కల్వర్టును నిర్మించాలంటూ ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.




## ముగిసిన ఉపమాక వెంకన్న కల్యాణోత్సవాలు

(నక్కపల్లి, ప్రభాత వార్త):



మండలంలోని ఉపమాక క్షేత్రంలో ఈ ఏడాది శ్రీవారి వార్షిక కల్యాణోత్సవాలు శుక్రవారం రాత్రి చివరి రోజు పుష్పయాగోత్సవాలతో ఘనంగా ముగిశాయి. గత నెల 26 నుంచి ఈ నెల 6వ తేదీ వరకూ. 9 రోజుల పాటు కన్నుల పండువగా ఉపమాక వెంకన్న వార్షిక కల్యాణోత్సవాలు జరిగాయి. బుధవారం నుంచి శుక్రవారం వర కూ ఆలయంలో పుష్పయాగోత్సవాలు నేత్రపర్వంగా నిర్వహించారు.ఈ సంవత్సరం హోం మంత్రి అనిత కృషితో ఎప్పుడూ లేని విధంగా శ్రీవారి ఉత్సవాలకు ఘనమైన ఏర్పాట్లు చేపట్టారు. రికార్డు స్థాయిలో భక్తులు తొలి రోజు నుంచి ఆలయానికి వస్తున్నారు. ఈ సంవత్సరం హుండీల ద్వారా ఆదాయం కూడా గణనీయంగా పెరుగుతుందని భావిస్తున్నారు. ఉత్సవాలు వ ముగిసినప్పటికీ ఉపమాక గ్రామంలో జాతర కొనసాగుతోంది. ఈ నెల 17 వరకూ తీర్థం సాగుతోంది. ఉపమాక ఆలయానికి దర్శనానికి వచ్చే భక్తులంతా తిరుగుప్రయాణంలో ఇంటికి కావల్సిన సుగంధ ద్రవ్యాలతో పాటు, అనేక వస్తువులను కొనుగోలు చేసి తీసుకెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. వీకెండ్ రోజుల్లో కూడా ఈ ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా కనబడు తోంది. పాంచరాత్ర ఆగమశాస్త్రం ప్రకారం స్వామివారి ఉత్సవాలను నిర్వహించారు. శుక్రవారం రాత్రి పుష్పయాగోత్సవాలు ముగింపు సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## డ్వాక్రా మహిళలతో సమావేశం..డిప్యూటీ ఎంపిడిఓ సత్యనారాయణ

(ఎస్ రాయవరం మార్చి 6 ప్రభాత వార్త



మండల కేంద్రమైన ఎస్ రాయవరం మరియు పలు గ్రామాలు గెద్ద పాలెం. వమ్మవరం. తిమ్మాపురం.. గ్రామ పంచాయతీలలో జరుగుతున్న ఇంటి పన్నులు వసూలు ప్రక్రియలో భాగంగా ఆయా గ్రామాల డ్వాక్రా మహిళలతో డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతీ పంచాయతీలో శత శాతం ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేయాలని. గృహ యజమానులు పంచాయతీకి ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి సిబ్బందికి సహకరించాలని పేర్కొన్నారు. ఇంత వరకు ఇంటి పన్నులు చెల్లించని వారు ఎవరైనా ఉంటే వారు వెంటనే చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు.. పంచాయతీ కార్యదర్శి జాన్సీ రాణి. మహిళలు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## హోం మంత్రి అనిత ఆరోగ్యం కోసం చర్చిల్లో ప్రార్థన

నక్కపల్లి, ప్రభాతవార్త

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆరోగ్యం బాగుండాలని దేవుడు నిండు నూరేళ్లు ఆరోగ్యం ప్రసాదించాలని కోరుతూ శుక్రవారం చర్చిల్లో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. మండలంలోని పెద్ద తీనార్ల బాప్టిస్ట్ చర్చిలో ఎంపీటీసీ సభ్యులు మెరుగు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సంఘ సభ్యులు ప్రార్థనలు చేశారు.

## పాఠశాలకు ప్రహరీ గేట్ ఏర్పాటు

నక్కపల్లి, మార్చి6, ప్రభాతవార్త



మండలంలో స్థానిక బాలుర ఉన్నతపాఠశాలకు అధికారపార్టీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టివెంకటేష్ చొరవతో హెట్రో గ్రూప్ ఆఫ్ కంపెనీ ఆధ్వర్యంలో వారి ఆర్థిక సహకారంతో ఎట్టకేలకు ప్రహరీగేట్ ఏర్పాటు చేసినట్లు హెచ్.ఎమ్ పతివాడ విజయ తెలిపారు.త్వరలో జరిగే పదవతరగతి పరీక్షలు దృష్టిలో ఉంచుకుని సమస్యపరిష్కారం చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.దీనికి తోడు హైవేని ఆనుకుని పాఠశాల ఉండడంతో ప్రహరీగేట్ నిర్మాణం చేపట్టడం ఎంతో అవసరమని ఈ కల సాకారమైందని పలువురు అభిప్రాయపడ్డారు.

## నూకాంబిక ఆలయం వద్ద షాపులు తొలగింపు

అనకాపల్లి రూరల్ మార్చి 6;ప్రభాతవార్త



అనకాపల్లి గవరపాలెం శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం ఎదురుగా ఉన్న దుకాణాలను శుక్రవారం తెల్లవారి జీవీఎంసీ అధికారులు జెసిబి సాయంతో తొలగింపు చర్యలు చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న 80వ వార్డ్ ఇంచార్జ్ కొణతాల నీలిమ భాస్కర్ అక్కడికి చేరుకొని సొంత స్థలాల్లో షాపులు నిర్మించుకుంటే తొలగించే అధికారం జీవీఎంసీ అధికారులకు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. దీనిపై జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి మాట్లాడుతూ అమ్మవారి ఆలయానికి వెళ్లే రోడ్డు 60 అడుగులు వెడల్పు మాస్టర్ ప్లాన్ లో ఉన్నట్లుగా తెలిపారు. ఆ ప్లాన్ ప్రకారం 60 అడుగులు రోడ్డుకు మినహాయించి జీవీఎంసీ అనుమతులు తీసుకొని దుకాణాలు నిర్మించుకోవాలని సూచించారు. జీవీఎంసీ అనుమతులు లేకుండా ఎటువంటి నిర్మాణాలు చేపట్టిన చర్యలు తీసుకుంటామన్నారు. తొలగిస్తున్నట్లు గత నెల 17న సచివాలయం టౌన్ ప్లానింగ్ అధికారులు ముందస్తుగా నోటీసులు అంటించారని ఇప్పటివరకు షాపు యజమాని నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో తొలగింపు చర్యలు చేపట్టమన్నారు. మరో రెండు రోజుల్లో నూకాంబిక అమ్మవారి జాతర ప్రారంభమవుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీ ని దృష్టిలో పెట్టుకొని టౌన్ ప్లానింగ్ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలపై చర్యలు తీసుకున్నారని అన్నారు. ఈ సంఘటనతో అక్కడ ఉద్రేకత వాతావరణం నెలకొనడంతో అ మార్గంలో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో డి.ఎస్.పి ఎం శ్రావణి సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. షాప్ యజమానులు జీవీఎంసీ అధికారులతో డి.ఎస్.పి శ్రావణి మాట్లాడారు. ట్రాఫిక్ సిఐ వెంకటనారాయణ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.



## గిరిజన మత్స్యకారులకు ఉచిత వలలు,బొట్లు ఇవ్వాలి

### మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌కు వినతి -దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

పాడేరు,మార్చి6,ప్రభాతవార్త:



ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ పరిధిలో గల గిరిజన మత్స్యకారులను ఉద్దేశించి మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి శ్రీవాసరావు ను దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి కలిసారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ ముంచంగిపుట్టు మండలం పరిధిలో గల గిరిజన మత్స్యకారులను ఉచితంగా వలలు బొట్లు మంజూరు చేయాలని అలాగే ప్రభుత్వ గుర్తింపు లైసెన్స్ ఇవ్వాలని ప్రభుత్వం మంజూరు చేసే రాయితీ తో కూడిన రుణాలు మంజూరు చేయాలనీ మైదాన ప్రాంతంలో ఉండే మత్స్యకారులకు వర్తించే నిబంధనలను గిరిజన ప్రాంతంలో ఉండే గిరిజన మత్స్యకారులకు వర్తించేలా చూడాలని దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సమస్యలను పరిష్కరించేలా చూస్తానని ఆయన అన్నారు సర్పంచ్ తో పాటు టీడీపీ యువ నాయకుడు త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలతో పేరుతో ఘరానా మోసం

### వైసీపీ మండల అధ్యక్షుడు నిర్వాహకంతో లబోదిబోమంటున్న నిరుద్యోగ యువత -గత్యంతరం లేక పోలీసులను ఆశ్రయించిన బాధితులు

దుంబ్రిగుడ, మార్చి 06, ప్రభాతవార్త



ప్రభుత్వం, అధికారం మాది మీకు నచ్చిన శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ స్థానిక వైసీపీ మండల అధ్యక్షుడు ఘరానా మోసానికి తెర లేపిన సంఘటన మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అధికారంలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ ఉన్నారనే బలమైన సంకల్పంతో ఆయన పార్టీ నామినేటెడ్ పదవిలో ఉండడంతో నమ్మి గిరిజన నిరుద్యోగ యువతి, యువకులు లక్షలాది రూపాయల ముట్టజెప్పి మోసపోయిన నిరుద్యోగుల బాధితులు స్థానిక పోలీసు పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించిన సంఘటన వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించి దుంబ్రిగుడ మండలంలో వైసీపీ మండల అధ్యక్షుడిగా ఆయన ఇప్పటికి కొనసాగుతున్నారు. ఐటీడీఏ పరిధిలో వ్యవసాయ శాఖ విభాగంలో టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులతో పాటు బ్యాంకు ఉద్యోగాల ఇప్పిస్తానంటూ లక్షలాది రూపాయలను వసూలు చేసి ముఖం చాటేశారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో నిరుద్యోగులను తీసుకెల్లి అక్కడికి లాడ్జిల్లాలో ప్రేవేటు వ్యక్తులతో ఇంటర్వ్యూలను చేయించి నకిలీ నియామక పత్రాలను సృష్టించి బురడి కొట్టించారు. తీరా సంవత్సారాలు గడుస్తున్నా ఇప్పటికి ఉద్యోగాలు రాకపోవడంతో ఆయనను సంప్రదిస్తే ముఖం చాటేశారని, నిరుద్యోగ యువత అవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక మండల కేంద్రానికి చెందిన సంతవలస గ్రామానికి చెందిన గొల్లోరి రాందాస్ గత నెల 14న పోలీసు స్టేషన్ ను ఆశ్రయించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసు యంత్రాంగం ఆయనను పిలిపించగా తీసుకున్న నగదును వారం రోజుల్లో ముట్టజేస్తానని హామీనిచ్చి ముఖం చాటేశారు. పోతంగి పంచాయతీ ఉయ్యలగుడ గ్రామానికి చెందిన తాంగుల కోటేశ్వరరావు అనే యువకుడికి 2023లో బ్యాంకులో మేనేజరు పోస్టు పేరుతో నకిలీ నియామక పత్రాన్ని సృష్టించి మోసం చేశారని అవేదన వ్యక్తం చేశారు. ఆయన నిర్వాహకంతో దుంబ్రిగూడ, అరకులోయ మండలాల్లో బాదితులు చాలామంది ఉన్నారని బాధితులు అంటున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి వైసీపీ మండల అధ్యక్షుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

## పర్యావరణ ముప్పుపై అవగాహన ర్యాలీ

దుంబ్రిగుడ, మార్చి 06 ( ప్రభాతవార్త)



మండలంలోని అరకు వారపు సంతలో పర్యావరణ ముప్పు పై అటవీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. ఈసందర్భంగా అటవీశాఖ రేంజ్ అధికారి కోటేశ్వర రావు ఆధ్వర్యాన హైస్కూల్ జంక్షన్ నుంచి సచివాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.అంతరం ఆయన మాట్లాడుతూ అడవులకు నిప్పు - సమస్త జీవులకు - పర్యావరణానికి వాటిల్లే ముప్పు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అడవులు ఉండడం వల్ల సమాజానికి పర్యావరణానికి ఎంతో దోహద పడుతున్నా యాన్నరు.అడవుల్లో మంటలు వేయకుండా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ పి ఉద్దంగి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.కోట నియోజవర్గ వైసీపీ పరిశీలకులుగా పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి నియామకం

పాడేరు,మార్చి6,ప్రభాతవార్త



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయనగరం జిల్లా శృంగవరపుకోట (ఎస్.కోట) అసెంబ్లీ నియోజక వర్గం పార్టీ పరిశీలకురాలు పాడేరు మాజీ ఎమ్మెల్యే,వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మిని నియమిస్తూ ఆ పార్టీ అధినేత,మాజీ సిఎం వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కేంద్రకార్యాలయం నుంచి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసారు.విజయనగరం జిల్లాలో ఉన్న రాజాం(ఎస్సీ) నియోజక వర్గానికి పరిశీలకులుగా కె వి వి సూర్యనారాయణ రాజు, చీపురుపల్లి పరిశీలకులుగా పెడాడ రమణికుమారి, బొబ్బిలి పరిశీలకుగా రోశీగోలి జగన్నాథం, నెల్లిమర్ల పరిశీలకుగా నెక్కల నాయుడు బాబు,విజయనగరం పరిశీలకులుగా తూముల భాస్కరరావు, గజపతినగరం పరిశీలకులుగా శోభా స్వాతి రాణి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.విజయనగరం జిల్లాలో నూతనంగా నియమించిన నియోజకవర్గ పరిశీలకులు కేంద్ర కార్యాలయాన్ని సమన్వయం చేసుకుంటూ ఆ జిల్లా రీజనల్ కో-ఆర్డినేటర్,జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్లమెంట్ నియోజక వర్గ పరిశీలకుల సహాయ కారీగా వ్యవహరించ నున్నారు.

## ఆస్తి పన్నుల రివిజన్ పిటిషన్లను క్షుణ్ణంగా పరిశీలించాలి

### జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త:

రెవిన్యూ విభాగానికి సంబంధించిన ఆస్తి పన్నుల రివిజన్ పిటిషన్లను క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జోనల్ కమిషనర్లను ఆదేశించారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ సమావేశ మందిరం నుండి రెవెన్యూ విభాగానికి సంబంధించిన ఈ ఆర్ పి లపై అందరు జోనల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ రెవెన్యూ విభాగానికి సంబంధించిన అన్ని జోన్లలో ఉన్న ఈ ఆర్ పి లను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఆస్తి పన్నులు, ఖాళీ స్థలాల పన్నుల మదింపు మొదలైన వాటి విషయాలలో అధికారులు ఆస్తులకు సంబంధించిన ప్లాను, దస్తావేజులు, ఆయా ప్రాంతాలు, ఆస్తుల పరిశీలన క్షుణ్ణంగా జరపాలన్నారు. ఈ ఆర్ పి లో పెట్టుకున్న దరఖాస్తులకు సంబంధించి ఆస్తి పన్నుల తగ్గింపు, సర్దుబాట్లు, వడ్డీ మాపి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే ఈ ఆర్ పి దాఖలు చేసిన అర్జీదారుడు తమ ఆస్తులకు సంబంధించిన ఆస్తి పన్నులను పూర్తి స్థాయిలో చెల్లించిన పిదప మాత్రమే వాటిని పరిగణనలోనికి తీసుకొని తగు ప్రక్రియ జరపాలని జోనల్ కమీషనర్లకు కమీషనర్ ఆదేశించారు. అలాగే 2025-26 సంవత్సరంనకు సంబంధించి ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులు, నీటి చార్జీలు, సంబంధిత బకాయిలను వెంటనే వసూళ్లు చేసే ప్రక్రియ నిరంతరం జరిగేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమీషనర్లకు కమీషనర్ ఆదేశించారు.



## కంజరి తోటలో అగ్ని ప్రమాదం రెండు ఎకరాల్లో కాఫీ, మిరియాల తోట దగ్ధం

### ప్రభుత్వం ఆదుకోవాలని కాఫీ రైతు వినతి

అరకు రూరల్, మార్చి 6, ప్రభాత వార్త



అల్లూరి జిల్లా, అరకులోయ మండలం, బస్కి పంచాయితీ పరిధిలోకి వచ్చే కంజరి తోట గ్రామ కాఫీ తోటల్లో ప్రమాదవశాస్తూ జరిగిన అగ్ని ప్రమాదంలో జి అప్పలనాయుడు అనే కాఫీ రైతుకి చెందిన రెండు ఎకరాల కాఫీ మొక్కలు, మిర్యాల తోట దగ్ధమయ్యాయి. కాఫీ తోటలో ఊహించిన విధంగా అగ్నిప్రమాదం సంభవించడంతో కాఫీ రైతు అప్పల నాయుడుకి చెందిన సుమారు రెండు ఎకరాల్లో ఉన్న కాఫీ మొక్కలతో పాటు మిర్యాల తీగలు మంటల్లో దగ్ధమయ్యాయి. కంజరి తోట గ్రామంలోని కాఫీ మొక్కలు, మిరియాల తోట మంటల్లో దగ్ధమవడాన్ని గమనించిన గ్రామస్తులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించడంతో పాటు, ఇతర పంటలకు వ్యాప్తి చెందకుండా అగ్గి లైన్ చేసి అదుపు చేశారు. అయితే అప్పటికే అప్పలనాయుడు కి చెందిన రెండు ఎకరాల కాఫీ మొక్కలు, మిర్యాల తీగలు దగ్ధమయ్యాయి. ఏడాది కాలంగా కాఫీ పంటపై వచ్చిన ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకునే అప్పలనాయుడు చెందిన కాఫీ, మిరియాల తోట అగ్ని ప్రమాదంలో దగ్ధమవడంతో నష్టపోయిన కాఫీ రైతుని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## 8న పాడేరు ఎన్జీఓ భవనంలో అల్లూరి జిల్లా ఏపీ ఎన్జీఓ జేఏసి ఎన్నికలు

పాడేరు,మార్చి6,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసి రాష్ట్ర కార్యవర్గ ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీని ఎన్నుకోవాలని నిర్ణయించడం జరిగింది. ఈ ప్రక్రియలో భాగంగా అల్లూరి జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ డిమాండ్లను (జీతాల పెంపు, పెన్షన్ విధానం, భత్యాలు) ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి, సమస్యలపై సమష్టిగా పోరాడేందుకు బలమైన జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసే నిమిత్తం ఈ నెల 8వ తేదీ (ఆదివారం) మధ్యాహ్నం 2 గంటలకు పాడేరు ఎన్జీఓ అసోసియేషన్ భవనంలో సమావేశం నిర్వహించ నున్నామని జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి మరియు కార్యవర్గం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావునా జిల్లా పరిధిలోని గుర్తింపు పొందిన ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ అనుబంధ అన్ని ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయ సంఘాల జిల్లా అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులు ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లాలోని ఉద్యోగులందరి ఐక్య గొంతును వినిపించేలా, సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవడంలో మీ అందరి భాగస్వామ్యం అత్యంత అవసరమని తెలుపుతున్నాము. కావున పైన తెలిపిన సమయాన్ని గమనించి ఎన్జీఓ అసోసియేషన్ అనుబంధ అన్ని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విధిగా హాజరై ఈ ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయవలసిందిగా అల్లూరి సీతా రామరాజు జిల్లా ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ కోరారు.

## భవితకు బాట ఉచిత డ్రైవింగ్ శిక్షణ

### నిరుద్యోగ యువత ఈ శిక్షణ కార్యక్రమన్ని సద్వినియోగం చేసుకోవాలి



అరకు రూరల్, మార్చి 6, ప్రభాతవార్త

అరకు : సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ పాడేరు వారీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యం శిక్షణ సంస్థ మరియు రిషి నాలెడ్జి హబ్ ఫౌండేషన్ సంయుక్తగా 45 రోజుల పాటు గిరిజన నిరుద్యోగ యువతి, యువకులకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమం అరకు మహిళ డిగ్రీ కళాశాలలో ప్రాంగణంలో ఘనంగా ప్రారంభం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా పాల్గొని ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ రీజినల్ చైర్మన్ సియ్యారి దొనుదొర, పాడేరు మాజి శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి, జిల్లా నైపుణ్య శిక్షణ అధికారి డాక్టర్ రోహిణి ఇతర అధికారులు కలిసి ముందుగా జ్యోతి ప్రజలు చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఇది నిరుద్యోగ యువతకు చాల మంచి కార్యక్రమం ప్రభుత్వం యువతి యువకులను మంచి మార్గంలో నడిపించి, వారికి నైపుణ్యం శిక్షణ ఇప్పించడమే మాన ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువతకు ఏ రంగంలో నైపుణ్యం శిక్షణ ఇప్పించిన తద్వారా వారు ఆర్థికంగా అభివృద్ధి చెంది వారి కుటుంబం సంతోషంగా ఉండటమే ప్రభుత్వ లక్ష్యమని, ఎపుడు మన ముఖ్యమంత్రి పరితపిస్తూ ఉంటారు అన్నారు. మీరు అందరూ మంచిగా ఈ శిక్షణ కాలం ను వినియోగించుకుని క్రమ శిక్షణతో పట్టుదలతో నేర్చుకోవాలని యువకు సూచించారు. మీకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. పాడేరు మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ మన ప్రాంత అంత టూరిజం ప్రాంతం ఈ ప్రాంతం అంతా అభివృద్ధి చెందాలి అంటే యువతి యువకులకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతి ఉపాధి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. అందులో భాగంగా మన జిల్లాలో ఉన్న యువతకి ఈ డ్రైవింగ్ శిక్షణ ద్వారా మంచి జరుగుతుందని, ప్రతి ఒక్క నిరుద్యోగ యువత గ్రహించి ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సభ్యులు చేసుకోవాలని, ఈ శిక్షణ ద్వారా లబ్ధి పొందాలని ఆమె పిలుపునిచ్చారు. మన ముఖ్యమంత్రి ఎప్పుడు చదువుతో పాటు ఏదో రంగంలో నైపుణ్యం, శిక్షణ ఇప్పించడం ద్వారా వారు జీవితంలో మరింత అభివృద్ధి చెందుతారు అని ఎప్పుడు అంటుంటారని ఆమే అన్నారు. ఈ శిక్షణ పూర్తి చేసుకొని మీరు అంత ఉపాధి అవకాశలు పొందాలని సూచించారు. మన ప్రాంతం లో మహిళలకు డ్రైవింగ్ శిక్షణ ఇవ్వడం ఇదే మొదటి సారి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ డైరెక్టర్ కృష్ణారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యువతికి నైపుణ్యం శిక్షణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ఎక్కువ నిధులను కేటాయిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకున్నా ప్రతి ఒక్కరికీ ట్రైకార్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడనికి కృషి చేస్తామని అయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లో తెలుగుదేశం పార్టీ నాయకులు బొర్రా.విజయరాణి,సుబ్బారావు, భారతీయ జనతా పార్టీ నాయకులు పెనుమాక రవి, డోంబు నాయుడు, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి డాక్టర్ పి. రోహిణి, ఐటిడిఏ ట్రైకార్ అసిస్టెంట్ ఎన్. సీతారామయ్య, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి. చలపతిరావు, వాసవ్య మహిళా మండలి టి. సునీత,రిషి నాలెడ్జి హబ్ ఫౌండేషన్ చైర్మన్ పి. చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## పామ్ ఆయిల్ కొనుగోలులో "పతాంజలి" తిరకాస్

### రైతులకు కంపెనీ సిబ్బందికి మధ్య వివాదం -కోసిని పంటను తిరిగి ఇళ్ళక మోసిన రైతులు



గొలుగొండ మార్చి 5 ప్రభాతవార్త

పామ్ ఆయిల్ రైతులను పతాంజలి కంపెనీ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. ప్రతి 15 రోజులకు కొన్ని పంటలో కోతల విధిస్తూ రైతులను కన్నీరు పెట్టిస్తుంది. గురువారం చోద్యం, ఏటి గైరంపేట వద్ద కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తీసుకొచ్చిన పంటను కంపెనీ సిబ్బంది తిరిగి ఇళ్లకు పంపించారు. గతంలో ఎప్పుడు జరగని విధంగా పంటను కొనుగోలు చేయకపోవడంపై రైతులు ఆందోళనకు దిగారు. లేత గెలలు అధికంగా ఉన్నాయని తూకం అనంతరం వారికి అనుకూలంగా ఉన్న గెలలు మాత్రమే లారీలో లోడ్ చేస్తున్నారు. మిగిలినవి తీసుకోమంటూ తెగేసి చెప్తున్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా కంపెనీ వ్యవహరించడంపై రైతులు ఆగ్రహం చెంది నిరసన చేపట్టారు. పతాంజలి కంపెనీ ప్రైవేట్ కాటాలను ఏర్పాటు చేసుకొని ప్రతి 15 రోజులకు రైతుల నుండి పామాయిల్ గెలలను కొనుగోలు చేస్తూ వస్తుంది. . ఇప్పటివరకు ఒకటి రెండు గెలలు తప్ప కోసుకొచ్చిన పంటను మొత్తం రవాణా చేసుకుటుంది. ఈ పరిణామంతో తమ గోడును చెప్పుకునేందుకు అటు కంపెనీ సిబ్బంది అయితే పట్టించుకునే తీరేలేదు. హార్టికల్చర్ అధికారులు పరిశీలిచి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పుకొస్తు న్నారు. ఈ విధంగా రైతులను ఇబ్బంది పెట్టడం తగదని అధికారులు కంపెనీ ప్రతినిధులు తమ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. పతాంజలి కంపెనీ ప్రతినిధిగా ఉన్న శివ అనే వ్యక్తి రైతులు తీసుకొచ్చిన పంటను పుచ్చకాయలుగా పోల్చడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. హార్టికల్చర్ అధికారి శిరీషను ఈ సంఘటనపై వివరణ కోరగా ఏటి గైరంపేట, చోద్యం రెండు కొనుగోలు కేంద్రాల ద్వారా తలెత్తిన సమస్యను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి వివరిస్తానని అన్నారు.




## గిరిజన ప్రాంతంలో ప్రభుత్వ ఉద్యోగాలు స్థానిక ఆదివాసీలకే రిజర్వేషన్ కల్పించాలి..

### షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం వెంటనే చేయాలి..మెగా డీఎస్సీలో అక్రమంగా ఏజెన్సీకి నియమించిన గిరిజనేతర ఉపాధ్యాయులను వెనక్కి పంపాలి.. ఆదివాసీ సత్యాగ్రహ యాత్రను విజయవంతం చేయాలి.. గిరిజన ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు బజ్జంగి. బాబురావు..



ముంచంగిపుట్టు మార్చి 6(ప్రభాతవార్త)

గిరిజన ప్రాంతంలో ప్రభుత్వ ఉద్యోగాలు స్థానిక ఆదివాసులకే రిజర్వేషన్ కల్పించాలని షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం వెంటనే చేయాలని మెగా డీఎస్సీలో అక్రమంగా ఏజెన్సీకి నియమించిన గిరిజనేతర టీచర్స్ ను వెంటనే వెనక్కి పంపాలని అదేవిధంగా జీవో నెంబర్ 3 ని వెంటనే పునరుద్ధరించాలని ఆదివాసీ సత్యాగ్రహ యాత్రను గిరిజనులంతా విజయవంతం చేయాలని గిరిజన ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు బజ్జంగి. బాబురావు కోరారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత ప్రభుత్వ ఉద్యోగాలలో స్థానిక ఆదివాసీలకే రిజర్వేషన్ కల్పిస్తానని , పోలవరం ముంపు ప్రాంతాలతో ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివాసీలకు హామీ ఇచ్చారని ఇచ్చిన మాట ప్రకారం షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం వెంటనే చేయాలని రంపచోడవరం చింతూరు డివిజన్లు మరియు ఏలూరు జిల్లా కేఆర్ పురం ఐటీడీఏ పరిధిలోని షెడ్యూల్ ప్రాంతాన్ని కలిపి రంపచోడవరం కేంద్రంగా కారం తమన్న దొర పేరిట మరో ప్రత్యేక ఆదివాసి జిల్లాను ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ 2025 నవంబర్ 9న పోలవరం జిల్లా వీఆర్ పురం మండలం కొటారి గుమ్మ గ్రామం నుండి ఆదివాసి సత్యాగ్రహం యాత్రను చేపట్టిందన్నారు. ఈ యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా షెడ్యూల్ ప్రాంతాల్లో కొనసాగుతుందన్నారు. పోలవరం ప్రత్యేక జిల్లా ఆదివాసీ జేఏసీ సాధించుకున్న చారిత్రాత్మకమైన గొప్ప విజయం అని ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం పోలవరం ముంపు ప్రాంతానికి రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక ఆదివాసి జిల్లా ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియమకాల చట్టం ఆదివాసీలకు చారిత్రాక అవసరం మాత్రమే కాదని తెలుగుదేశం ప్రభుత్వం యొక్క గురుతరమైన బాధ్యత కూడా అన్నారు. స్థానిక ఆదివాసీలతో ఉపాధ్యాయ నియమకాలకు ఉద్దేశించిన జీవో నెంబర్ 3 నీ షెడ్యూల్ ప్రాంతానికి రాజ్యాంగం నిర్దేశించిన ప్రత్యేక పరిపాలన నియమాలను పరిగణలోకి తీసుకోకుండా 2020 ఏప్రిల్ 22న కరోనా సమయంలో సుప్రీంకోర్టు కొట్టి వేసిందన్నారు. ఈ కేసులో సుదీర్ఘకాలంగా కొనసాగిన న్యాయ ప్రక్రియలో ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఆదివాసీల పక్షాన బలమైన వాదనలు వినిపించని కారణంగా జీవో నెంబర్ 3 రద్దు కాబడిందన్నారు. ఒక్క జీవో రద్దుతో ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులన్నీ రద్దయినట్టేనన్నారు. అమలులో ఉన్న 28 జీవోలకు ను కూడా అమలు చేయడానికి ప్రభుత్వం నిరాకరిస్తుందని ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా జీవో నెంబర్ 3 రద్దు తర్వాత 2025 మెగా డీఎస్సీలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 500 ఉపాధ్యాయ ఉద్యోగాలు కోల్పోయామని అంతేకాకుండా గడిచిన ఐదేళ్లలో ఏకలవ్య గురుకులాలు కేజీబీవీ ట్రైబల్ వెల్ఫేర్ విద్యాసంస్థలు పాడేరు మెడికల్ కళాశాల వైద్య ఆరోగ్య మొదలైన వివిధ శాఖలలో చేపట్టిన నియమకాల్లో సుమారు 20వేల ఉద్యోగాలు కోల్పోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇకనుండి ఉభయ తెలుగు రాష్ట్రాలు ఆదివాసీల విద్యా ఉద్యోగ ఉపాధి సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో పురోగతిని కూడా కోల్పోయామన్నారు. జీవో నెంబర్ 3 రద్దు తర్వాత ఏజెన్సీలో గిరిజన భూములకు రక్షణకు ఉద్దేశించిన 1/70 భూ బదలాయింపు నిషేధ చట్టం రద్దుకు సుప్రీంకోర్టుల (1580/2023) గిరిజనేతరులు కేసు వేశారన్నారు ఈ కేసులో ఉభయ తెలుగు రాష్ట్రాలు ప్రభుత్వాలు ఇంప్లీడ్ పిటిషన్ వేయకుండా గత మూడేళ్లుగా కాలయాపన చేస్తున్నారన్నారు . తమ ప్రధాన డిమాండ్ లైన షెడ్యూల్ ప్రాంతం ఉద్యోగ నియామకం చట్టం వెంటనే చేయాలని మెగా డీఎస్సీలో అక్రమంగా ఏజెన్సీకి నియమించిన నాన్ ట్రైబర్ టీచర్స్ ను వెనక్కి పంపించాలని ఆ ఉద్యోగాలన్నీ స్థానిక గిరిజనులతోనే భర్తీ చేయాలన్నారు అదేవిధంగా 1/70 భూ బదలాయింపు నిషేధిత చట్టం రద్దుకు సుప్రీంకోర్టులో దాఖలు పడిన 1580/2023 కేసులో ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఇంప్లీడ్ పిటిషన్ వేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఐదో షెడ్యూల్ ప్రాంతంలో ప్రతిపాదిత హైడ్రో పవర్ ప్రాజెక్ట్ బాక్సైట్ మైనింగ్ ప్రాజెక్టులన్నీ వెంటనే రద్దు చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లాని జోన్-1 లోనే కొనసాగించాలని ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజనేత్తరుల కు జారీచేసిన వాటర్ కార్డులు రేషన్ కార్డులు ఆధార్ కార్డులు మొదలగు అన్ని రకాల గుర్తింపు పత్రాలను వారి సొంత ప్రాంతాలకు బదిలీ చేయాలని బోగస్ ఎస్టీ సర్టిఫికెట్లు తక్షణమే రద్దుచేసి ఆ సర్టిఫికెట్లు జారీ చేసిన రెవెన్యూ అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ క్రిమినల్ కేసులు పెట్టాలని పోలవరం నిర్వాసిత సమస్యలు వెంటనే పరిష్కరించి ప్రతి నిర్వాసిత కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఆదివాసీల పరిపాలన సౌలభ్యం కోసం అసెంబ్లీ ప్రాంగణంలో టి.ఎ.సి భవనం నిర్మించి పరిపాలన యంత్రాంగాన్ని నియమించాలన్నారు. నాన్ షెడ్యూల్ గ్రామాలుగా నిర్లక్ష్యం చేయబడిన ఆదివాసీ గ్రామాలను భారత రాష్ట్రపతి ఉత్తర్వులు సి.ఒ.9,సి.ఒ.30, డసి.ఒ 50 ప్రకారం షెడ్యూల్ ఏరియా గా పునః నిర్వహించి (రీ-డిఫినీ) ఐటీడీఏ ల పరిపాలన కిందకు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆదివాసి సత్యాగ్రహ యాత్ర అల్లూరి జిల్లాలో మార్చి 7 నుండి మార్చి 9 వరకు ముంచంగిపుట్టు మండలంలో నిర్వహించడం జరుగుతుందని మార్చి 7న శనివారం వారపు సంతలో భారీ ర్యాలీని నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మార్చి 10 నుండి 12 వరకు పెదబయలు మండలంలో ను మార్చి 13 నుండి 14 వరకు దుంబ్రిగూడ మండలంలోని మార్చి 15 నుండి 16 వరకు హుకుంపేట మండలంలోనూ, మార్చి 18 నుండి 19 వరకు కొయ్యూరు మండలంలోనూ, మార్చి 20 నుండి 21 వరకు గూడెం కొత్త వీధి మండలంలోనూ, మార్చి 22 నుండి 24 వరకు చింతపల్లి మండలం లోనూ, మార్చి 25 నుండి 26 వరకు జిమాడుగుల మండలంలోనూ మార్చి 27 నుండి 30 వరకు పాడేరు మండలంలోనూ ఆదివాసీ సత్యాగ్రహ యాత్రను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయా మండలాల్లో వారపు సంతల్లో ప్రత్యేక ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఏప్రిల్ 3న ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు పాడేరులో ఆదివాసీ సత్యాగ్రహ ర్యాలీని భారీగా నిర్వహించనున్నామని ఈ కార్యక్రమానికి గిరిజనులు అంతా హాజరై ర్యాలీని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాడీ నాయకులు ముఖి. రామకృష్ణ, పల్లుల లింగన్న, పలువు ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు



విజయవాడలోని ఆంత్రా లూక్స్ కన్వెన్షన్‌లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్ అయ్యన్న పాత్రుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యకామాలను ప్రారంభించిన సీఎం చంద్రబాబు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు

## కొత్తూరులో పలు కార్యక్రమాలకు హాజరైన కలమట



కొత్తూరు, మార్చి 6 ప్రభాతవార్త

పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ మూర్తి శుక్రవారం కొత్తూరు మండ లంలో పర్యటించారు. ముందుగా మదనాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని పాతపాడు గ్రామానికి చెందిన బూరడా భుజంగరావు కుమారుని వివాహ వేడుకకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహ వేడుకకు విచ్చేసిన మాజీ ఎమ్మెల్యేను గ్రామస్తులు మరియు అభిమానులు ఆత్మీయంగా ఆహ్వానించారు. అనంతరం నివగాం గ్రామానికి చెందిన కలమట కుటుంబానికి అత్యంత సన్నిహితులు, అభిమాని అయిన బూరడా మిన్నరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నారని తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. మిన్నారావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన, ధైర్యంగా ఉండాలని కోరారు. మెరుగైన వైద్యం అందేలా చూస్తామని, ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తమ అభిమాన నాయకుడు స్వయంగా వచ్చి పరామర్శించడంతో మిన్నారావు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## సీతయ్య ఫౌండేషన్‌లో వెలుగులు నింపిన ఆరోగ్యవరం

కంచిలి, మార్చి 6 ప్రభాతవార్త:



కంచిలి మండలం మండపల్లి గ్రామం సమీపంలో గల సీతయ్య ఫౌండేషన్‌లో వృద్ధులకు సోంపేట ఆరోగ్యవరం కంటి ఆసుపత్రి చికిత్సలు అందజేశారు. ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు కంటి పరీక్షలు చేసి ఐదుగురికి కంటి ఆపరేషన్ చేసి కళ్ళజోలుతో పాటు మందులను ఉచితంగా అందజేశారు. వీరికి సీతయ్య ఫౌండేషన్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు మన్యంలో జిల్లా కలెక్టర్ పర్యటన

సీతంపేట, మార్చి 6 ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ వై.ప్రభాకర్ రెడ్డి శనివారం సీతంపేట మన్యంలో పర్యటించనున్నట్లు ఎంపీడీవో బీబీ మిశ్రా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పి పి ఈతమానుగుడా పంచాయతీలోని ఇప్పగూడ గ్రామంలో ముస్తాబు కార్యక్రమానికి ఉదయం 10 గంటలకి హాజరు కానున్నారు. అదేవిధంగా జగతపల్లి గ్రామాన్ని కూడా సందర్శించనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి అధికారులు హాజరు కావాలని కోరారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రంని ఐటీడీఏ పీవో ఆకస్మిక తనిఖీ



సీతంపేట, మార్చి 6 ప్రభాతవార్త

సీతంపేట బాలికల గురుకుల పాఠశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని ఐటిడిఎ పీవో పవార్ స్వప్నిల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలోని అన్ని గదులను పరిశీలించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీటి సదుపాయం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, సూర్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పితే నీటి అడుగుకే

సంతకవిటి, మార్చి 6 ప్రభాతవార్త



సంతకవిటి మండలం చిత్తారపురం పంచాయతీ గారన్నాయుడుపేట గ్రామం మరియు అప్పల అగ్రహారం పంచాయతీ పనసపేట గ్రామాల మధ్య సాయన్న గెడ్డపై నడక వంతెన ప్రమాదకరంగా ఉన్నది. ఈ వంతెనపై నుంచి ప్రజలు ద్విచక్ర వాహనాలతో ప్రయాణిస్తున్నారు. ఈ వంతెనకి ఇరువైపులా సైడ్ గోడలు లేక ప్రమాదకరంగా మారింది. గత ప్రభుత్వం నిర్మాణం పూర్తి చేయకుండా మధ్యలోనే ఆపేశారు. గారన్నాయుడుపేట గ్రామస్తులు కొన్ని దశాబ్దాలుగా రవాణా సదుపాయాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు, గ్రామంలో ఉన్న ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. వైద్యం కోసం శ్రీకాకుళం వెళ్ళాలంటే చుట్టూ తిరిగి వెళితే 50 కిలోమీటర్ల పడుతుంది. ఆదే ఈ గెడ్డపై శాశ్వత వంతెన నిర్మిస్తే 20 కిలోమీటర్ల దూరంలో శ్రీకాకుళం చేరుకుంటారు. ఏళ్ల తరబడి ప్రభుత్వాలు మారుతున్న తమ బాధలు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శాశ్వత వంతెన నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## జెడ్పీహెచ్ఎస్‌కు వరల్డ్ ఆన్ వీల్స్




సంతకవిటి, మార్చి 6 ప్రభాతవార్త:

మండలంలో కొండ గూడెం గ్రామంలో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారు వరల్డ్ ఆన్ వీల్స్ బస్సుని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌కు తేవడం జరిగింది. విద్యార్థులందరికీ గ్రూపుల వారీగా కంప్యూటర్‌పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. విద్య మెరుగవుతున్న కొలది అప్డేట్ అవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం, పాఠశాల సిబ్బంది, జీఎంఆర్ వాలంటీర్ సంజీవరావు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాలు ద్వారా రాగులు కొనుగోలు

కోటబొమ్మాళి, మార్చి 6 ప్రభాతవార్త :



రబీ సీజన్‌లో రైతులు పండించిన రాగులను రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జిల్లా వ్యవసాయాధికారి కె.త్రినాథస్వామి అన్నారు. ఆయన కోటబొమ్మాళి పంచాయతీలో రబీలో రైతులు సాగు చేస్తున్న పంటలపై ఎరువుల యాజమాన్యం, నీటి తడులు ఇవ్వటంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కావలసిన యంత్ర పరికరాలు త్వరలో 50శాతం రాయితీపై అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఖరీఫ్‌లో రైతులు సాగుచేస్తున్న వరి పంటను సుమారుగా 9 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. టెక్కలి ఏడీఏ కె.జగన్మోహనరావు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు బోయిన రమేష్, ఎంఈవో ఎస్.గోవిందరావు, వీఏఏ సీహెచ్ గిరిజ, బి.దివ్య రైతులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల సాగు లాభదాయకం :జిల్లా వ్యవసాయాధికారి త్రినాధ స్వామి



సంతబొమ్మాళి, మార్చి 6 ప్రభాతవార్త

ప్రస్తుత సమాజంలో ఆరోగ్యవంతమైన ఆహారపు అలవాట్లలో భాగంగా చిరుధాన్యాలు ఉత్పత్తులకు విశేషమైన ఆదరణ, వినియోగం పెరుగుతున్న దృష్ట్యా వాటి సాగు లాభాదాయకంగా మారుతుందని జిల్లా వ్యవసాయధికారి కోరాడ త్రినాథ స్వామి అన్నారు. వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ శిక్షణా కార్యక్రమంలో భాగంగా సంతబొమ్మాళి మండలం కాకరాపల్లి గ్రామంలో చిరుధాన్యాల సాగు ప్రాధాన్యత సాగు మెళకువలపై రైతు శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. పంట మార్పిడిలో భాగంగా 3000 ఎకరాల పైచిలుకు విస్తీర్ణంలో రాగుల సాగు చేయడం ద్వారా సంతబొమ్మాళి మండల రైతులు అభినందనీయులు అన్నారు. గౌరవ రాష్ట్ర వ్యవసాయశాఖా మాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు మండలంలో నాలుగు చోట్ల రాగుల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు పౌరసరఫరాల శాఖ వారికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. త్వరలో ఏర్పాటవుతాయన్నారు. కార్యక్రమంలో టెక్కలి సహాయ వ్యవసాయ సంచాలకులు కె.జగన్మోహనరావు, సంతబొమ్మాళి మండల వ్యవసాయాధికారి రాళ్లపేట అప్పారావు, వ్యవసాయ విస్తరణాధికారి గొండు శ్రీధర్, వి.ఏ.ఏ లు సాహుకారి గణేష్, బడగల బాలచంద్ర, దొంకాన రామరాజు, చింతాడ ధర్మారావు,సర్పంచ్ పల్లి జోగారావు, రైతులు పాల్గొన్నారు.

## మత్స్యకార గ్రామాల అభివృద్ధి కోసం మంత్రికి వినతి



సంతబొమ్మాళి, మార్చి 6 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీ పరిధిలోని మత్స్యకార గ్రామాల అభివృద్ధికి అవసరమైన పలు మౌలిక సదుపాయాలపై మరువాడ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును విజయవాడలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. సాగర్ మాల ప్రాజెక్టు కింద మత్స్యకార గ్రామాల్లో సోలార్ లైట్లు ఏర్పాటు చేయడం, శాశ్వత తుఫాన్ రక్షిత భవనం నిర్మాణం, రుద్రభూమి భవనం ఏర్పాటు, జల జీవన్ మిషన్ ద్వారా మంచినీటి ట్యాంకు నిర్మాణం, మత్స్యకారుల కోసం విశ్రాంతి భవనాలు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు. ఈ సందర్భంగా పై అంశాలపై మంత్రితో చర్చించి వాటిని త్వరితగతిన అమలు చేయాలని దాసురాజు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన మంత్రి సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు సానుకూలంగా స్పందిస్తూ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## నేడు ఉపాధి హామీ పథకంపై సోషల్ ఆడిట్

వీరఘట్టం, మార్చి 6 ప్రభాతవార్త

మండలంలోని 34 పంచాయతీల్లో మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులకు గాను ఈ నెల 7వ తేదీ ఉదయం 10 గంటలకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో సోషల్ ఆడిట్ కార్యక్రమం జరగనున్నట్లు ఎంపీడీవో బి.వెంకటరమణ, ఏపీఓ జి.సత్యంనాయుడులు శుక్రవారం విలేకరులకు తెలిపారు 1.4.2024 నుండి 31.3.2025వ ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులకు ఈ సోషల్ ఆడిట్ కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా సవరణ చేయాలి



ఇచ్ఛాపురం, మార్చి 6 ప్రభాతవార్త:

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేసేంతవరకు తెలుగు రాష్ట్రాల్లో శాంతియుత, నిరంతర ప్రజాస్వామ్యత పోరాటం కొనసాగుతుందని మాలమహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షుడు అర్ ఎస్ రత్నాకర్ అన్నారు. స్థానిక రోటరీ హాల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న మాలలను ఎస్సీ వర్గీకరణ పేరుతో, అన్ని రాజకీయ పార్టీలు కుట్రపూరితంగా మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తూ ఉన్నాయని, అన్ని రాజకీయ పార్టీలు కుట్రపూరితంగా మాల సామాజిక వర్గాన్ని దోపిడీదారులుగా చిత్రీకరించాయని, దీన్ని ఐక్యంగా ఎదుర్కొని పోరాడాలని, లేకపోతే సామాజిక వర్గం ఉనికి తెలుగు రాష్ట్రాల్లో పూర్తిగా కనబడకుండా పోతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన చట్టాలు చేసినప్పటికి ప్రజాస్వామ్యంలో ప్రజలే సుప్రీమ్, ప్రజలు పోరాటం చేస్తే ఏ ప్రభుత్వాలైన తోక ముడిసి చేసిన కుట్రపూరిత చట్టాలు వెనక్కి తీసుకోవాల్సిందేనన్న విషయాన్ని మీరంతా తెలుసుకోవాలని అన్నారు. అపూర్వ సహోదరులు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి, తెలుగు రాష్ట్రాల్లో వేరే సమస్య లేనట్టు, ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను డైవర్ట్ చేసేందుకు, ఎస్సీ వర్గీకరణ తలపైకి తీసుకొచ్చారని, ఎస్సీ వర్గీకరణ ముసుగులో బిజెపి దేశవ్యాప్తంగా దళితుల ఐక్యతను దెబ్బతీసి, దళితులు ఎప్పటికీ రాజ్యాధికారం వైపు కన్నెత్తి చూడకుండా ఉండేందుకు, దేశవ్యాప్త కుట్రకు తెర లేపారని అన్నారు. రిజర్వేషన్ పేరుతో, వందలో దాదాపుగా ఇద్దరికే బెనిఫిట్ జరుగుతోందని వందలో ఇద్దరికీ ఇచ్చే ఈ బెనిఫిట్స్‌ని, వర్గీకరణ పేరుతో, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న 59 ఎస్సీ కులాలకు సమానంగా ఎలా పంచుతారని, అలాగే ఈ రెండు బెనిఫిట్స్ ని మోడీ దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు సమానంగా ఎలా పంచుతారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ముసుగులో, దళిత జాతిని విచ్ఛిన్నం చేస్తామన్న ఈ టైంలో, ఐక్యంగా పోరాడలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం నియోజకవర్గం దళిత సంఘ నాయకులు సల్ల దేవరాజ్, పొట్నూరు భగవాన్, నూతలపాటి బాబురావు, దడ్డ చంద్రశేఖరం, బాగ మోహన్ రావు, నెల్లి సూరిబాబు, బడియా నాగేశ్వరరావు, పందిరి లోకేష్, మద్దిల కేశవరావు, ఎస్.చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్‌కు శాశ్వత సభ్యత్వం ఇవ్వాలి

### ఎస్సీ కమిషన్ సభ్యులు సీతారాంకు విన్నపం

వీరఘట్టం, మార్చి 6 ప్రభాతవార్త



36 సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులు దళిత సమస్యలపై పోరాటం చేస్తూ, యువతకు ప్రభుత్వ ఉపాధి అవకాశాలను తెలియజేస్తూ దళితుల సంక్షేమానికి విశేష కృషి చేస్తున్న ఎస్సీ ఎస్టీ టీచర్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్‌కు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యత్వం ఇవ్వాలని ఆ సంఘ నేతలు ఎస్సీ కమిషన్ సభ్యులు రావాడ సీతారాంకు విన్నవించారు. శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అలాగే 342 జీవో ప్రకారం ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల ప్రమోషన్‌కు అవసరమయ్యే స్టడీ లీవ్‌ను అమలు చేయాలని, దళితవాడలో పాఠశాలల పనివేళల అనంతరం ట్యూటర్లను నియమించాలని, ఈ విధంగా చేయడం వలన ఎస్సీ ఎస్టీ విద్యార్థుల్లో డ్రాప్ అవుట్‌ను తగ్గించేందుకు వీలుంటుందని వారు కోరారు. జీవో నెంబర్ 3ని షెడ్యూల్డ్ ఏరియాలోని గిరిజనులు మాత్రమే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను నియామకాలు జరగాలని వారు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ టీచర్ ఫెడరేషన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుల ఎండి సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్ను వెంకట్రావు, మన్యం జిల్లా అధ్యక్షులు అంపోలు సూర్యనారాయణ, గౌరవ అధ్యక్షులు దూసి శ్రీ బాబు, పత్రి రామ్మూర్తి, మండల కార్యదర్శి గుణాన దుర్గాప్రసాద్, అన్ను ప్రసాదరావు, పక్కి పుష్పనాదం, సీతారాం తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎస్సీ కమిషన్ సభ్యులు సీతారామును ఘనంగా సత్కరించి మెమొంటోను అందజేశారు.

## భారతదేశంలో అత్యధిక పింఛన్లు ఆంధ్రప్రదేశ్‌లోనే



-ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన

ఆమదాలవలస, మార్చి 6 ప్రభాతవార్త

భారతదేశంలో అత్యధిక పింఛన్లు అందజేసిన రాష్ట్రం ఏపీ అని ఎమ్మెల్యే, పీయూసీ కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఏపీ అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా వాటికి మద్దతు తెలుపుతూ ఎమ్మెల్యే రవికుమార్ శుక్రవారం అసెంబ్లీలో ప్రసంగించారు. ఏడాదికి 33 వేల కోట్ల రూపాయలతో 65 లక్షల లబ్ధిదారులకి పింఛన్ అధిక మొత్తంలో ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. అన్ని వర్గాలకు న్యాయం చేసే ప్రజాహిత బడ్జెట్ అని అన్నారు. బడ్జెట్‌లో కేటాయించిన నిధులపై విశ్లేషణాత్మకంగా ఈ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను సంతోషపరుస్తూ అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగా రూపొందించబడిందని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించడం అభినందనీయమని తెలిపారు. సామాజిక న్యాయం మరియు సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన ఈ బడ్జెట్ నిజమైన ప్రజాహిత బడ్జెట్ అని ఎమ్మెల్యే రవికుమార్ ప్రశంసలు కురిపించారు. అలాగే రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని కూన రవికుమార్ అన్నారు. సంవత్సరానికి సుమారు రూ.33 వేల కోట్ల వ్యయంతో 65 లక్షల మంది లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ మాత్రమే అని ఆయన గర్వంగా చెప్పుకోవచ్చు అని అన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా రూపొందిన ఈ బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది వేస్తుందని ముఖ్యమంత్రి మరియు ఆర్థిక మంత్రి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌కు కూటమి ప్రభుత్వానికి ఈ సందర్భంగా తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే కూన రవికుమార్ తెలిపారు.

## పాతపాడు - నివగాం ప్రజల దశాబ్దాల కల సాకారం

### -రూ.1.50 కోట్లతో రహదారి పనులకు శంకుస్థాపన చేసిన డాక్టర్ మామిడి సాయి గణేష్

కొత్తూరు, మార్చి 6 ప్రభాతవార్త :



కొత్తూరు మండల పరిధిలోని పాతపాడు-నివగాం గ్రామ ప్రజల చిరకాల వాంఛను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు (ఎంజీఆర్) నెరవేర్చారు. శుక్రవారం పాతపాడు రహదారి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ మామిడి సాయి గణేష్ భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు. ఏసియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్ సహకారంతో సుమారు ఒక కోటి 50 లక్షల రూపాయల నిధులతో ఈ రహదారిని నిర్మించనున్నారు. గతంలో 2014-19 తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ కొన్ని అనివార్య కారణంగా ఈ పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయి. దీంతో గ్రామస్తులు రవాణా సౌకర్యాల లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని, నిరంతర కృషి ఫలితంగా నిధులు విడుదల చేయించి ఈ పనులను మళ్లీ పట్టాలెక్కించారు. ఈ సందర్భంగా సాయి గణేష్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని, ఎమ్మెల్యే ఎంజీఆర్ నాయకత్వంలో నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలకు కూడా మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ రహదారి పూర్తి కావడంతో పాతపాడు, నివగాం గ్రామ ప్రజల రవాణా కష్టాలు తీర్చడమే కాకుండా, ప్రాంతీయ అభివృద్ధికి ఊతం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మండల ఎన్డీఏ కూటమి నాయకులు అగతముడి మాధవరావు, అగతముడి అరుణ్ కుమార్, మాతల గాంధీ, జయరాజ్, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు కోసమే ప్రజాదర్బార్



ఆమదాలవలస, మార్చి 6 ప్రభాతవార్త

ప్రజా సమస్యల కోసమే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు జిల్లా పార్టీ అధ్యక్షుడు మొదలవలస రమేష్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు, ఎమ్మెల్యే కూన రవికుమార్ పిలుపు మేరకు ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో టిడిపి కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే ఎమ్మెల్యే రవికుమార్ దృష్టికి తీసుకొని వెళ్తామని అన్నారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలు తీర్చేందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే రవికుమార్ ఉంటారని ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునని అన్నారు. ప్రజాపాలన దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సనపల డిల్లేశ్వరరావు, హనుమంతు నాగభూషణరావు, నాగళ్ళ మురళీధర్, చౌదల గోవిందరావు,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కోడిస సచివాలయ సర్వేయర్ సస్పెన్షన్

సీతంపేట, మార్చి 6 ప్రభాతవార్త

సీతంపేట మండల పరిధిలో ఉన్న కోడిస గ్రామ సచివాలయంలో విలేజ్ సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న నెల్లి శివను సస్పెండ్ చేస్తూ జిల్లా సర్వేయర్ రికార్డ్ నిర్వహణ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే అభియోగంపై సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## ఈ చేతి పంపు బోరు బాగు చేయండి మహాప్రభో!



రాజాం, మార్చి 6 ప్రభాతవార్త

రాజాం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అమ్మవారి కాలనీ దారిలో ఉన్న మద్దువలస నిర్వాసిత కాలనీ దగ్గరలో చేతి పంపు బోరు మరమ్మతులకు గురై సుమారు 5 సంవత్సరాలుగా పనిచేయడం లేదు. మున్సిపాలిటీ పంపిణీ చేసే నీళ్లు రాకపోతే ఈ చేతిపంపు బోరు మాకు దిక్కు అని స్థానికులు తేల్చి చెప్పారు. గతంలో చాలాసార్లు మున్సిపల్ అధికారులకు తెలియపరిచిన ఎటువంటి చర్యలు చేపట్టలేదు. వచ్చే వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణకు తగు చర్యలు చేపట్టాలి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ఈ చేతి పంపు బోరుపై మున్సిపాలిటీ సిబ్బంది చర్యలు తీసుకొని బాగు చేయవలసిందిగా స్థానికులు కోరుతున్నారు.

## నేడు రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు జిల్లా కేంద్రానికి రాక

### ఎస్సీ సంఘాల నుంచి వినతుల స్వీకరణ



వీరఘట్టం, మార్చి 6 ప్రభాతవార్త:

రాష్ట్ర ఎస్.సి కమిషన్ సభ్యులు రావాడ సీతారాం నేడు (శనివారం )జిల్లా కేంద్రానికి చేరుకోనున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికారిత అధికారి ఎం.శ్యామల తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మార్చి 7వ తేదీ ఉదయం 10.30 గం.ల నుండి స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో అందుబాటులో ఉంటారని, వివిధ ఎస్సీ సంఘాల నాయకులు, ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరిస్తారని అన్నారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు ఆమె ఆ ప్రకటనలో వివరించారు.

## మహిళలు ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలి : వైద్యాధికారి డాక్టర్ యు.కిరణ్ కుమార్



రాజాం, మార్చి 6 ప్రభాతవార్త

ప్రతి మహిళ ఆరోగ్యం పట్ల అవగాహన కల్గి జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,ఆదర్శనగర్ వైద్యాధికారి డాక్టర్. యు. కిరణ్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా అందత్వ నివారణ సంస్థ విజయనగరం సౌజన్యంతో, పుష్పగిరి కంటి ఆసుపత్రి విజయనగరం సహకారంతో ప్రభావతి జాగృతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆదర్శనగర్ ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక మహిళా నేత్ర వైద్య శిబిరంలో ఆయన మాట్లాడుతూ ఇంటికి వెలుగు ఇల్లాలని, మహిళలు కంటి ఆరోగ్యం కాపాడుకోవాలని, బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి అసంక్రమణ వ్యాధులు నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. ఏ మాత్రం అనారోగ్య లక్షణాలు కనిపించినా సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించాలని కోరారు. అప్తాల్మిక్ ఆఫీసర్ ఎస్.వసంతరావు నేత్ర పరీక్షలు నిర్వహించి 15 మందికి నేత్ర సంబంధిత వ్యాధుల పూర్తి పరీక్షలు, సలహాల కొరకు పుష్పగిరి కంటి ఆసుపత్రి, విజయనగరంనకు తరలించారు. ఆనంతరం మహిళా దినోత్సవం పురస్కరించుకొని,నేత్ర సేవలు అందించడంలో ఉత్తమ ప్రతిభ కనపరచిన మాదిగ వీధి సచివాలయం ఆశా వర్కర్ వెంకటలక్ష్మి మరియు దోసరి రామినాయుడువలసకు చెందిన ఆశా వర్కర్ రాజేశ్వరిని ప్రభావతి జాగృతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్యాధికారి డాక్టర్. ఉంగా కిరణ్ కుమార్,మహిళా ఆరోగ్య పర్యవేక్షకురాలు వేగిరెడ్డి కళావతి చేతుల మీదుగా దుశ్శాలువతో సామాజిక కార్యకర్త ఎస్.వసంతరావు సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సెస్ ఏ.దేవి, కె.రామలక్ష్మి, డిజిటల్ అసిస్టెంట్ కె.రాంబాబు,లాబ్ టెక్నీషియన్ జె.సింహాచలం, ఫార్మాసిస్ట్ ఏం.శాంతి తదితరులు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ పార్టీ కార్యాలయం ప్రారంభం

ఇచ్ఛాపురం, మార్చి 6 ప్రభాతవార్త:



నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం ఆ పార్టీ సమ న్వయకర్త సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి నేతృత్వంలో జరిగింది. ఇచ్ఛాపురం పాత హైవేలో సబ్ స్టేషన్ పక్కన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇచ్ఛాపురం నియోజకవర్గం పార్టీ కార్యాలయం శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాసు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసారు. పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయకర్త మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం పార్టీ పతాకావిష్కరణ చేసారు. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కార్యాలయం చాంబర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కృష్ణదాసు మాట్లాడుతూ సాడి శ్యాంప్రసాద్ సమన్వయకర్తగా నియామకం తరువాత ఓ కార్యాలయం ఏర్పటు చేసి పార్టీ కార్యక్రమాలు నిర్వహణకు, కార్యకర్తలకు కలయికకు ఒక ఆవాసాన్ని ఏర్పాటు చేసారని చెప్పారు. శ్యాంప్రసాద్‌ని కార్యకర్తలు సహకరించాలని నాయకులను, కార్యకర్తలను కోరారు. తమ్మినేని సీతారాం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను ఎత్తి చూపడానికి సిద్దంగా వుండాలని, ప్రజలు జగన్మోహన్ రెడ్డి పాలనను నేటి కూటమి పాలనను బేరీజు వేసుకుంటూ ప్రభుత్వం పట్ల వ్యతిరేకతతో వున్నారని దానిని ప్రజల పక్షాన పోరాటనికి సిద్ధం కావాలని కోరారు. డాక్టర్ అప్పలరాజు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నాయకత్వం ప్రజల మళ్ళీ కోరుకుంటున్నారని, ఇచ్ఛాపురం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని పార్టీ ఇచ్ఛాపురం నియోజకవర్గం శ్యాంప్రసాద్ రెడ్డి నేతృత్వంలో బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఇసి సభ్యులు పిరియా సాయిరాజ్, నరేష్ కుమార్ అగర్వాల్ (లల్లూ) రాష్ట్ర బి.సి విభాగం కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్, మున్సిపాలిటీ చైర్ పర్సన్ పిలక రాజలక్ష్మి, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఉలాల భారతీ దివ్య, సల్ల సుగుణ దేవరాజు, ఎంపిపి బోర పుష్ప, రాష్ట్ర మున్సిపల్ విభాగం సంయుక్త కార్యదర్శి సుగ్గు ప్రేమ్ కుమార్, రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం కార్యదర్శి పూడి నీలాచలం, రాష్ట్ర రైతు విభాగం సంయుక్త కార్యదర్శి బెందాళం జయప్రకాష్, రాష్ట్ర క్రిష్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శి ప్రత్తి అన్వేష్, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు నర్తు ప్రేమ్‌కుమార్, సోంపేట జడ్.పి.టి.సి తడక యశోద జోగారావు, కంచిలి ఎంపిపి పైల దేవదాసు, జడ్.పి.టి.సి ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు, కవిటి ఎంపిపి ప్రతినిధి, మండల పార్టీ అధ్యక్షుడు కడియాల ప్రకాశ్, మండలం పార్టీ అధ్యక్షులు పాతిర్ల రాజశేఖరరెడ్డి, వజ్జ మృత్యుంజయ, మాజీ జడ్.పి.టి.సి దక్కత నూకయ్య, వైస్ ఎంపిపిలు దువ్వ వివేకానందరెడ్డి, దున్న గురుమూర్తి, ఎంపిటిసి నీలాపు జగదీష్, ఆశి పురుషోత్తం, పిట్ట ఆనంద్, జిల్లా సంయుక్త కార్యదర్శి జల్లు యుగందర్, మాజీ ఎఎంసి చైర్మెన్ ప్రతినిధులు చాట్ల తులసీదాస్, నూతలపాటి బాబూరావు, కౌన్సిలర్ ప్రతినిధులు పిలక విజయ్,కౌన్సిలర్‌లు బచ్చు జగన్, చిడిపోతు జగన్, పొన్నపువ్వల తేజేశ్వరరావు, చాట్ల తిరుపతి, సాలిన గాంధీ, నియోజకవర్గ సర్పంచ్‌లు కారింగి త్రినాధ్, దుక్క ధనలక్ష్మి, బుడ్డ కళ్యాణ్, పిలక జయరాం, డొక్కరి బలరాం, కొణపల సురేష్, నీలాపు సారధి, నవీన్ కుమార్ అగర్వాలా( బబ్లూ) వలపల వెంకట రమణ దుర్గాశి ధర్మారావు, లడ్డు కేశవమహాపాత్రో, గుమ్మిడి రామదాసు, ఆశి కృష్ణారెడ్డి, లోపింటి దీనబంధు రెడ్డి, దక్కత తిమ్మరుసు రెడ్డి, సప్ప వంశీ, సాడి జయరాం, కాళ్ళ మదన్, కాళ్ళ తేజ నాలుగు మండలాల పలువురు సీనియర్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ అంటే భయం కాదు...బాధ్యత!

### విద్యార్థులకు దిశానిర్దేశం చేసిన ఎస్సై వెంకటేష్

కొత్తూరు, మార్చి 6 ప్రభాతవార్త :



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కొత్తూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థులకు పోలీసుల పనితీరుపై అవగాహన కల్పించేందుకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కొత్తూరు ఎస్సై కె.వెంకటేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక శ్రీ రాజ్ శ్రీనివాస్ విద్యాలయం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్ విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరు, ఆయుధాల వినియోగం, చట్టాలపై ప్రాథమిక అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన దిశ యాప్, షీ టీమ్స్ మరియు 100 డయల్ వంటి సేవల గురించి వివరించారు. విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగగలరని ఆయన పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ అంటే భయం పోగొట్టి, పోలీసులను స్నేహితులుగా భావించేలా చేసేందుకు ఈ ఓపెన్ హౌస్ ఎంతగానో దోహదపడిందని పాఠశాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండవెలగాడలో చురుగ్గా అడ్మిషన్ల క్యాంపైన్



నెల్లిమర్ల, మార్చి 6, ప్రభాతవార్త

రాబోయే విద్యా సంవత్సరం 2026-27 కి సంబంధించి మండలం లోని కొండవెలగాడ (రెగ్యులర్) ప్రాథమిక పాఠశాల పరిధిలో జరుగు తున్న విద్యార్థుల ప్రవేశాల క్యాంపైన్ ను మండల విద్యాశాఖాధికారి -2 సిద్ధాంతం త్రినాథ రావు శుక్రవారం పర్యవేక్షించారు. కార్యక్రమంలో ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న ఉచిత విద్య, ఏకరూప దుస్తులు, తల్లికి వందనం, డిజిటల్ విద్య, జి ఎఫ్ ఎల్ ఎన్ తదితర ప్రభుత్వ పథకాలు గురించి గ్రామస్తులకు వివరించారు. ప్రతిఒక్కరూ విధిగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈఓ త్రినాథ రావు తో పాటు ఉపాధ్యాయులు కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సతీష్ ,ఉపాధ్యాయులు బాలకృష్ణ ,శివ, విజయ లక్ష్మి, మూర్తి పాల్గొన్నారు. దాదాపు గా 31 మంది విద్యార్థులు నూతనంగా అడ్మిషన్ లు పొందినట్లు ప్రధానోపాధ్యాయుడు బి. సతీష్ తెలిపారు.

## విత్తన గుళికల తయారీపై అవగాహన



బాడంగి, మార్చి 6, ప్రభాతవార్త

భీమవరం రైతు సేవా కేంద్రం పరిధిలో విత్తన గుళికలు తయ్యారు చేయడం జరిగింది.విత్తన గుళికలు తయ్యారు చేయు విధానం మొదటిగా విత్తనాలను బీజామృతంతో విత్తన శుద్ధి చేయాలి తర్వాత బంక మట్టితో రెండు పొరలు బంక మట్టితో పూత పూయాలి తర్వాత ఘన జీవ అమృతం ఇంకొక పొరగా పూయాలి చివరిగా బూడిదతో అద్దడం వలన గుళికలలో ఉన్న తేమ పీల్చుకోవడం జరుగుతుంది. ఇలా చేయడం వల్ల విత్తనాలు ఎక్కువ కాలం పాడవకుండా ఉంటాయి. విత్తనము నీటి ఎద్దడిని తట్టుకుంటాయి.ఈ విత్తనాలను పొలంలో జల్లుకున్నట్లు అయితే ఎప్పుడూ వర్షం పడితే అప్పుడు మొలకెత్తుతాయి. మండల వ్యవసాయ అధికారి, గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,గ్రామ సర్పంచ్ ,గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు

### డి.ఓ.కే.హేమ సుందర్..



చీపురుపల్లి మార్చి 6 ప్రభాతవార్త

మనమిత్ర అనే ప్రభుత్వ సర్వీస్ ద్వారా ప్రజల వద్దకే అవసరమైన సేవలను అందుబాటులో చేసుకోగలరని చీపురుపల్లి డి, డి, ఓ, కే .హంసుందర్ ప్రజలకు అవగాహన కల్పిస్తూ శుక్రవారం మండలంలోని నిమ్మలవలస గ్రామంలో కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా సచివాలయాలను పరిశీలించి సచివాలయ సిబ్బందికి పరు సూచనలు చేశారు. ప్రత్యేకించి ఇంటి పనుల వసూలు పైన దృష్టి సారించాలని కోరారు. ప్రజలకు అవసరమైన సేవలను మన మిత్ర ద్వారా అందజేయాలని, అది తరహాలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వనమిత్ర వాట్సాప్ యాప్ ద్వారా ఆఫీసులను సందర్శించకుండానే.. ఫోన్ నెంబర్ ను మన సెల్ లో సేవ్ చేసుకొని, హాయ్ అని టైప్ చేసి, వాట్సాప్ యాప్ లో చాట్ చేస్తే ప్రజలకు అవసరమైన ఏ ఏ సర్వీసులు కావాలో అవి తెలుపుతాయి అని వివరించారు. ఇంటిపన్నులు, తిరుపతి దర్శనాలు బుక్ చేసుకోవడం , ట్రైన్ బస్ టిక్కెట్లు బుక్ చేసుకోవడం...ఇలా ఏదైనా చేసుకోగలరని అవగాహన కల్పించారు.రెవెన్యూ సర్వీసులు అన్నీ వాట్సప్ ద్వారా చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది అని వివరించారు. ప్రజల ఎల్లవద్దకు వెళ్లి అవగాహన కల్పిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.టెక్నాలజీ తో మానవ ప్రేమేయం లేని సర్వీసులు అందించాలని లక్ష్యం గా పనిచేస్తున్నమన్నారు.

## సమస్యలు పరిష్కరించకుంటే మరో పోరాటానికి సిద్ధం : కార్మికులు

సాలూరు ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



రాష్ట్రంలో ఉన్న మున్సిపాల్టీలు ఇంకా కార్పొరేషన్లలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరిం చడంలో కూటమి సర్కార్ నిర్లక్ష్యంగా ఉందని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ తెలియజేసింది.రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పట్టణంలో శుక్రవారం ఉదయం నుండి రెండు రోజుల రిలే నిరాహార దీక్షను కమిటీ అధ్యక్ష కార్యదర్శులు టి శంకరరావు,రవి ప్రారంభించారు. జిల్లా కార్యదర్శి ఎన్.వై నాయుడు మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అధికారం కోసం అనేక వాగ్దానాలు చేశారని, నేడు కనీసం కార్మికుల సమస్యల ను పట్టించుకోని పరిస్థితి ఉందని పలు సమస్యలు వివరించారు.అనంతరం కార్మికులు ఇచ్చిన వినతిపత్రం అందుకున్న డీఈ ప్రసాద్ మీ సమస్యల పరిష్కరించేలా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని భరోసా కల్పించారు.శానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ,ఏఇ అలేక్ కుమార్ శ్రామిక మహిళా సంఘం కన్వీనర్ టి ఇందు,కో-కన్వీనర్ స్వప్న,సభ్యులు లక్ష్మి సంగీత, జయంతి, మీడియా ఇన్చార్జ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంలో జాగ్రత్తలు తీసుకోవాలి..



శృంగవరపుకోట,మార్చి6, ప్రభాతవార్త

పోషకాహారంలో జాగ్రత్తలు తీసుకోవాలని అంగన్వాడీ సూపర్ వైజర్ నాగరత్నం తెలిపారు. ఎస్.కోట అంగన్వాడీ ప్రాజెక్టు పరిధిలో పెద ఖండేపల్లి సెక్టార్‌కు సంభందించి అమ్మపాలెం గ్రామంలో శుక్రవారం మిషన్ శక్తి కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్ నాగరత్నం పాల్గొని మాట్లాడుతూ పిల్లలకు అందించే పోషకాహారం విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ముఖ్యంగా పిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వరాదని దాని వలన ముందు ముందు తల్లి తండ్రులే ఇబ్బందులకు గురవుతారని తెలిపారు.కార్యక్రమంలో పిల్లల తల్లి తండ్రులు,బాలింతలు పలువురు అంగన్వాడీ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్

### - వీరు పాత ముద్దాయిలే - రూరల్ సి ఐ ఎస్ శ్రీనివాస్ రావు

రామభద్రపురం,మార్చి6, ప్రభాతవార్త



రామభద్రపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దినము ఇద్దరు వ్యక్తులు అక్రమముగా తరలిస్తున్న 2.5 కేజీ గంజాయి, 200 రూపాయలను ఇద్దరు వద్ద నుండి స్వాధీనం చేసుకున్నట్లు సి ఐ తెల్పిరి. ఈ ముద్దయి పేర్లు 1.గుండెల దిలీప్ 2. నడిమింటి అఖిల్ కుమ్మరి వీధి చీపురుపల్లి ఇరువురు ఒరిస్సా నుండి గంజాయి పట్టుకొస్తుండగా రామభద్రపురం బైపాస్ రోడ్డు లో చర్చ్ వద్ద నిఘా వేసి పట్టుకున్నారు. 9-1-26 న 5-26 క్రైమ్ నెంబర్ 13 మంది అరెస్ట్ చేయగా ఈ ఇద్దరు తప్పించుకున్నారు జన ఇద్దరు పాత నేరస్తులు అవుట వలన వీరిపై నిఘా వేసినట్టు చెప్పిరి. గంజాయి అక్రమ రవాణా ను పూర్తి గా అరికట్టాలి అని ప్రయత్నం లో ఎస్ ఐ వి ప్రసాద్ రావు, అప్పారావు, సహకారం తో ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేసిరి. ఇద్దరినీ స్వాధీనం చేసుకున్న గంజాయి కేసు నమోదు చేసినట్లు సి ఐ శ్రీనివాస్ రావు తెలిపారు.

## ఉద్యాన పంటలను సాగుచేయాలి..

### రైతులకు జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి పిలుప -భోగాపురంలో పర్యటించి పంటల పరిశీలన

భోగాపురం, మార్చి 6 ప్రభాతవార్త :



అత్యధిక లాభాలను ఇచ్చే ఉద్యాన పంటలను సాగు చేయాలని జిల్లా రైతాంగానికి కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి పిలుపునిచ్చారు. భోగాపురం మండలంలో శుక్రవారం కలెక్టర్ పర్యటించారు. కొయ్యపేటలో రైతులు సాగుచేస్తున్న ఉద్యాన పంటలను పరిశీలించారు. పొలాల్లో దిగి రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సాగు చేస్తున్న పద్దతులు, మార్కెట్ సదుపాయం తదితర అంశాలను ఆరాతీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి స్థానంలో అత్యధిక ఆదాయాన్ని ఇచ్చే ఉద్యాన పంటలవైపు రైతులు దృష్టి సారించాలని కోరారు. వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పళ్లు, పూల సాగు ద్వారా నిరంతరం ఆదాయాన్ని పొందవచ్చునని సూచించారు. ఉద్యాన సాగు వైపు మళ్లే రైతులకు జిల్లా యంత్రాంగం అన్నివిధాలా సహకారాన్ని, ప్రోత్సాహాన్ని ఇస్తుందని హామీ ఇచ్చారు. అలాగే వారు పండించే పంటలకు మార్కెట్ సదుపాయాన్న, సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అందిస్తామని అన్నారు. అత్యధిక దిగుబడి కోసం సంప్రదాయ సాగు పద్దతులు బదులు ఆధునిక విధానాలను అవలంభించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో ఉద్యానశాఖ డిడి చిట్టిబాబు, వ్యవసాయశాఖ ఎడి నాగభూషణరావు, మండల వ్యవసాయాధికారి హైమావతి, ఉద్యాన అధికారి ఉమాభారతి తదితరులు పాల్గొన్నారు.

## తోపుడు రిక్షాలు చెత్త సేకరణ డబ్బాలు పంపిణీ



దత్తి రాజేరు మార్చి 6 ప్రభాతవార్త

స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇంటింటి చెత్త సేకరణ నిమిత్తం కోసం తోపుడురిక్షాలు మరియు చెత్త సేకరణ డబ్బాలను గోబ్యాశీ. మరడాశీ దాసరి పేట దత్తిరాజేరు గడసాశీ.గుచ్చిమి ఇంగిలాపల్లి కే కృష్ణాపురం. ఎం లింగాలవలస.పెదకాద గ్రామ పంచాయతీలకు ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్ ఎంపీడీవో కిషోర్ కుమార్ మండల పంచాయతీ అధికారి మనోరమ చేతుల మీదగా మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంపిణీ చేశారు గ్రామ పంచాయతీలను అభివృద్ధి పరచడమే కూటమి ప్రభుత్వలక్ష్యమని అన్నారు మనము పారేసిన చెత్త కూడా డబ్బులతో కొనుగోలు చేసి చెత్త సంపద కేంద్రానికి. తరలించి ఎరువులు తయారుచేసి దానిని రైతులు కొనుగోలు ద్వారా పంచాయతీలకు ఆదాయం వచ్చే మార్గాన్ని ప్రభుత్వం తీసుకుంటుంది అన్నారు దాని ద్వారా గ్రామ పంచాయతీల అభివృద్ధి చెందుతాయి అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్ నాయుడు టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ మిత్తి రెడ్డి ఈశ్వరరావు ఎంపిటిసి వంగపండు కృష్ణ టిడిపి నాయకులు బండి కృష్ణ గౌరునాయుడు వైసీపీ నాయకులు చప్ప సత్యనారాయణ రెడ్డి సింహాచలం గ్రీన్ అంబాసిడర్‌లు పాల్గొన్నారు.

## రేషన్ పంపిణీలో పారదర్శకత ఉండాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి- విలేజ్ రెవెన్యూ క్లినిక్ ద్వారా సమస్యలకు తక్షణ పరిష్కారం - పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన.. జెసి యశ్వంత్ కుమార్ రెడ్డి తహసిల్దార్ పిబాల, సిఎస్టి మారుతీ రావు

గరుగుబిల్లి, మార్చి 6, ప్రభాతవార్త





కార్డుదారులకు పంపిణీ చేసే రేషన్ లో పారదర్శకతను పాటించా లని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి తెలిపారు. జిల్లా పర్యటన లో భాగంగా మండల పరిధిలోని శివ్వాం మరియు గొట్టి వలస గ్రామాల్లో గల ప్రభుత్వ చౌక ధరల దుకాణాలను జాయింట్ కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదే విధంగా కొత్తూరు గ్రామంలో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు.గొట్టివలస గ్రామంలో విలేజ్ రెవెన్యూ క్లినిక్ ను జాయింట్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈసందర్భం గా దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లు, సరుకుల నిల్వలు మరియు బయోమెట్రిక్ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. కార్డుదారులకు పంపిణీ చేస్తున్న బియ్యం మరియు ఇతర నిత్యావసర వస్తువుల నాణ్య తను జె.సి. స్వయంగా పరిశీలించారు. నాణ్యతలో ఎటువంటి రాజీ పడకూడదని డీలర్లను ఆదేశించా రు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ సరుకులు అర్హులైన ప్రతి లబ్దిదారునికి సక్రమంగా అందాలని, సరుకులు పక్కదారి పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తూకంలో తేడాలు లేకుండా చూడా లని అధికారులను ఆదేశించారు. అదే విధంగా రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, భూసమ స్యల పరిష్కారంలో భాగంగా అర్హులైన ప్రతి రైతుకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కొత్తూరు గ్రామంలో నిర్వహించిన పట్టాదారు పాస్పుస్తకాల పంపిణీ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన ద్వారా భూ యజమానులకు పూర్తి హక్కులు కల్పిస్తున్నా మని తెలి పారు. రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా, క్షేత్ర స్థాయిలోనే పాస్పుస్తకాలు పంపిణీ చేయడం సంతోషదాయకమన్నారు. పాస్పుస్తకాల్లో ఏవైనా సాంకేతిక లోపాలు ఉంటే వెంటనే సంబంధిత తహశీల్దార్ దృష్టికి తీసుకువచ్చి సరిచేసుకోవాలని రైతులకు సూచిం చారు. గ్రామానికి చెందిన పలువురు రైతులకు స్వయంగా పాస్పుస్త కాలను పంపిణీ చేశారు. విలేజ్ రెవెన్యూ క్లినిక్ ద్వారా ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం లభించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి సూచిం చారు. మండలంలోని గొట్టివలస గ్రామ సచివాలయంలో నిర్వహిం చిన విలేజ్ రెవెన్యూ క్లినిక్ను జేసీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రెవెన్యూ రికార్డులను పరిశీలించి, క్లినిక్ పని తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన స్థానిక ప్రజల నుండి అర్జీలను స్వయంగా స్వీకరించారు. ప్రధానం గా భూ సమస్యలు, రేషన్ కార్డులు, ఇతర రెవెన్యూ అంశాలపై వచ్చిన ఫిర్యాదులపై ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం అధికా రులతో మాట్లాడుతూ క్లినిక్కు వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, గడువులోగా పరిష్క రించాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. క్లినిక్ ద్వారా క్షేత్రస్థాయిలోనే రెవెన్యూ సేవలు అందాలని, సామాన్య ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ పాము బాల, మండల పౌర సరఫ రాల శాఖ డిప్యూటీ తహసిల్దార్ మారుతీరావు, గ్రామ రెవెన్యూ అధికారి రాఘవరావు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

### -ఎంపీడీవో జి పైడితల్లి, ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారి - కొమరాడ ఐసిడిఎస్ పిఓ గొట్టాపు సుగుణకుమారి జిల్లా బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్ తవిటినాయుడు ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి

గరుగుబిల్లి, మార్చి 6, ప్రభాతవార్త





బాల్యవివాహాలు వలన కలుగునష్టాలతో పాటు పోక్సో చట్టం గురించి అవగాహన కల్పించేం దుకు పాఠశాలల్లో చదువుతున్న విద్యా ర్థులకు వ్యక్తిగత అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. పైడితల్లి అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ కే కనకదుర్గ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాల, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంకల్ప 20 రోజుల ప్రత్యేక కార్య క్రమంలో భాగముగా అవగాహన సదస్సులను నిర్వహిం చారు. ఈసందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎంపీడీవో జి. పైడితల్లి మాట్లాడుతూ బాల్య వివాహాలు వలన కలిగే నష్టాలు మరియు నివారణ ఫోక్సో యాక్ట్,?ప అవగాహన, టీనేజ్ గర్భాలు వలన కలిగే నష్టాలు, పోలీసు సేవలు, మహిళలపై జరిగే వేధింపులు, వన్ స్టాప్ సెంటర్ సేవలు, మిషన్ వాత్సల్య సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణకుమారి మాట్లాడుతూ చైల్డ్ మ్యారేజెస్ ప్రొహిబిషన్ యాక్ట్ 2006, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్, మహిళల హెల్ప్ నెంబర్ 181 గురించి వివరించారు. పార్వతి పురం మన్యం జిల్లా బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్ జి.తవిటినాయుడు మాట్లాడుతూ వైద్య, న్యాయ, రక్షణ, కౌన్సిలింగ్, ఆశ్రయం మరియు వరకట్న వేధింపులు, గృహహింస, మహిళలు బాలికలపై అత్యా చారాలు, పనిచేసే ప్రదేశంలో మహిళలపై వేధింపులు, పిల్లలు మహిళలు అక్రమ రవాణా, బాలి కలకు పర్సనల్ హైజనిక్ కోసం సైబర్ నేరాలు, రక్తహీనత నివారణ అలాగే వ్యక్తిగత ముస్తాబు తదితర అంశాల గురించి తెలియజేశారు.అదేవిధంగా బాల్యవివాహాలు మరియు బాల్యవివాహరహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దడం కోసం ఎంపీడీవో జి పైడితల్లి, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణకుమారి, గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారి, బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్ తవిటినాయుడు, ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి తదితరులు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో గరుగుబిల్లి ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి, వన్ స్టాప్ సెంటర్ కౌన్సిలర్ పల్లవి, కేసు వర్కర్ గౌరీశ్వరి, లాయర్ కె. కవిత, అంగన్వాడి వర్కర్లు పల్ల కృష్ణవేణి, మహంతి పద్మావతి, మూడడ్ల స్వాతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పోలమాంబ హుండీల ఆదాయం లెక్కింపు



మక్కువ మార్చి 6 ప్రభాతవార్త:

మక్కువ మండలం శంబర గ్రామములో వేంచేసి ఉన్న ప్రముఖ ఇలవేల్పు ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత రాష్ట్ర ప్రభుత్వం చే రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన పోలమాంబ అమ్మవారి 2026 సంవత్సరం జాతర మహోత్సవ ములు 3వ మంగళవారం నుండి 6వ మంగళవారంల ఆలయహుండీలు నుచదురగుడి, వనంగుడి హుండీలు ను శుక్రవారం ఉదయం 10 గంటలకు దేవదాయ శాఖ పార్వతీపురం మన్యం జిల్లా దేవదాయ శాఖ అధికారులు, ఆలయ ధర్మ కర్తలమండలి చైర్మన్ భక్తులు సమక్షంలో లెక్కించడ మైనది. సదరు హుండీలు లెక్కింపు చదురుగుడి 6 హుండీలకు 13,98,640లు, వనంగుడి6 హుండీలకు 4,95,127లువెరసి18,93,767 ఆదాయం వచ్చినది. 4 వారములుకు ఈ ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వాహక అధికారి బి శ్రీనివాసరావు తెలిపారు. ఈ హుండీలు లెక్కింపు కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా దేవదాయ శాఖ అధికారి రాజారావు, ఆలయ చైర్మన్ నైదాన చిన్న తిరుపతి లు పాల్గొన్నారు.

## అంధకారంలో బలిజిపేట

బలిజిపేట మార్చి 6 ప్రభాతవార్త



బలిజిపేట మండలం ప్రధాన కుండలలో వీధిలైట్లు రాత్రిపూట వెలగకపోవడం శోచనీయంగా మారింది మెయిన్ రోడ్ పోలీస్ సంబంధిత అధికారులు నాయకులు పర్యవేక్షణ లోపల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ లైట్లు ఏర్పాటు చేసి గ్రామంలో వెలుగు నింపాలని కోరుచున్నారు.

## పని ప్రదేశంలో ప్రథమ చికిత్స మందులు ఉండాలి

### ఎంపీడీవో సూర్యనారాయణ



వేపాడ, మార్చి 6, ప్రభాతవార్త

ఉపాధి శ్రామికులు పనిచేసే ప్రదేశంలో మంచి నీరు , నీడ ,ప్రధమ చికిత్స మందులు ఉండే విధంగా చూడాలని మేట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లను వేపాడ ఎంపీడీవో సిహెచ్ సూర్యనారాయణ ఆదేశించారు. శుక్రవారం ఆయన వేపాడ పంచాయతీ కన్నయ్య చేరువు లో శ్రామికుల మస్తరు వేరిఫికేషన్ జరిపారు. ముఖ ఆధారిత గుర్తింపును కొత్త యాప్ ద్వారా చేయాలని దీనిపై పలు సూచనలు సలహాలు అందించారుజ ప్రతి శ్రామికులు ఈ కేవైసీ ద్వారా హాజరు నమోదు చేయించుకోవాలని ,పని వేళలు పాటించాలని సూచించారు.

## మున్సిపల్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు ప్రారంభం




నెల్లిమర్ల మార్చి 6 ప్రభాతవార్త

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నెల్లిమర్ల నగర పంచాయతీ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు శుక్రవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. తమ సమస్యలపై ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని , విధి నిర్వహణలో మరణించిన రిటైర్ అయిన కార్మిక బిడ్డలకు ఉద్యోగాలు ఇస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని, జీతాల పెంపు, రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు, మట్టి ఖర్చులు , ఎక్స్గ్రేషియా పెంపు ,సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు , మహిళా కార్మికుల సమస్యలపై ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు, పీరియడ్స్ సమయంలో వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని తదితర సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఓ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (జంుఖ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నెల్లిమర్ల నగర పంచాయతీ కార్మికులు ఈ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ. జగన్మోహన్రావు దీక్షలను ప్రారంభించారు. యూనియన్ జిల్లా కోశాధికారి బి. హరిబాబు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కే. రామారావు వారు మాట్లాడుతూ తుపాకుల రవణమ్మ 2021 సెప్టెంబర్ 6 న , బొమ్మలు వెంకటి 2024 సెప్టెంబర్ 23 న ఇది నిర్వహణలో ఉండగా అనారోగ్యంతో మరణించారని, నేటికి ఐదేళ్లుగా వారి కుటుంబంలో ఉద్యోగం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రిలే నిరాహార దీక్షలో బాధిత కుటుంబ సభ్యులు బొమ్మాలి మేరీ, తుపాకుల లీలావతి,శ్రామిక మహిళా కార్మికులు బంగారు లక్ష్మి, తుపాకుల శ్యామల, మంగళగిరి లక్ష్మి, జలగదుగుల గౌరీ, మంగళగిరి వెంకటమ్మ, జలగదుగుల సరస్వతి, తుపాకుల ప్రశాంతి , జలగదుగుల చిన్న తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనలో జిల్లా ముందంజలో ఉండాలి

### జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి

పార్వతీపురం, మార్చి 6 ప్రభాతవార్త :

స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించడంలో జిల్లా ముందంజలో ఉండాలని, ఇందుకోసం జిల్లా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఆయన శాఖల వారీగా సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు ప్రాథమిక రంగాల్లో పురోగతి కనిపించాలని అన్నారు. రాష్ట్రస్థాయిలో అన్ని రంగాల్లో జిల్లా టాప్ 5లో నిలవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం నిర్దేశించిన వివిధ అభివృద్ధి సూచికల్లో మన జిల్లా రాష్ట్రస్థాయిలో టాప్ 5 లో ఉండేలా అధికారులు కృషి చేయాలని స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. రాష్ట్రస్థాయి ప్రగతి నివేదికల్లో జిల్లా వెనుకంజలో ఉంటే ఏమాత్రం ఉపేక్షించబోమని, ప్రతి అధికారి తమ శాఖాపరమైన ప్రగతికి బాధ్యత వహించాలని హెచ్చరించారు. రాష్ట్రస్థాయి డేటాను పరిశీలించి, దానిని మండలాల వారీగా విశ్లేషించుకుని క్షేత్రస్థాయిలో లక్ష్యాలను అధిగమించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ప్రతి శాఖాధికారి సచివాలయాల వారీగా సిబ్బందికి లక్ష్యాలను నిర్దేశించి, ఇప్పటివరకు సాధించిన ప్రగతిని మూడు రోజుల్లోగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అలాగే ప్రతి పంచాయతీలో ఒక నర్సరీ నిర్వహించాలని, తద్వారా వచ్చిన ఆదాయంతో పంచాయతీకి అదనపు ఆదాయం కావాలని అన్నారు. ప్రహరీ గోడలు లేని పాఠశాలల్లో గ్రీన్ ఫెన్సింగ్ ఉండాలని, గ్రీనరీ, ప్లేయింగ్ ఏరియా కచ్చితంగా ఉండాలని అన్నారు. అలాగే హెల్ప్ లైన్ నెంబర్లు అందరికీ కనిపించేలా రాయించాలని చెప్పారు. ప్రతీ జిల్లా అధికారి ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని ముస్తాబు గ్రామంగా తయారుచేసి సిద్ధం చేయాలని ఆదేశించారు. అధికారులు దత్తత గ్రామాల్లో బహిరంగ మలవిసర్జనకు స్వస్తి పలికించి, అందరూ మరుగుదొడ్లు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. మురుగుకాలువల్లో నీటి నిల్వలు లేకుండా చేయడం, పారిశుధ్యం, తాగునీరు వంటి మౌలిక వసతులు ఉండేలా చూడాలని చెప్పారు. ఉపాధి హామీ కింద అధికారులకు మొక్కలను ఇప్పిస్తామని, వాటిని నాటించే కార్యక్రమం కూడా దత్తత గ్రామాల్లో చేపట్టాలని సూచించారు. పంచాయతీలో పన్నులు శతశాతం వసూలు కావాలని, లక్ష్యాలను సాధించని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు వేగంగా చేరవేయడానికి వినూత్నంగా 'ఈ-టామ్ టామ్' కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. గ్రామాల్లోని ప్రజల ఫోన్ నెంబర్లు సేకరించి, వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రభుత్వ పథకాలు, సమాచారాన్ని నేరుగా ప్రజలకు చేరవేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ల సదస్సు సమయానికి అధికారులందరూ శాఖల వారీ కీ పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్ లతో కచ్చితమైన సమాచారంతో సిద్ధంగా ఉండాలన్నారు. గత సమావేశంలో నిర్దేశించిన లక్ష్యాల ప్రగతిని వివరిస్తూ నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## తిట్టేడవలసలో రెండవ రోజు కొనసాగుతున్న న్యాయ పోరాట దీక్షలు

పాచిపెంట మార్చి 6 ప్రభాతవార్త.




షెడ్యూల్ ప్రాంతములను గిరిజన సంక్షేమ శాఖ వెబ్ సైట్‌లో పొందు పరచమని ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ప్రజా వాజ్యం కేసు నంబరు. 32/2026 గా, ప్రధాన న్యాయమూర్తి ఉత్తర్వులను తేదీ 11/02/2026 న ఇచ్చియున్నందున, తీర్పును అనుసరించి షెడ్యూల్డ్ ప్రాంతంలో జాబితాను గిరిజన సంక్షేమ శాఖ వెబ్ సైట్ లో చేర్పించాలని, సాలూరు మండలం తుండ గ్రామపంచాయతీ జగ్గుదొరవలస గ్రామం లో చేయుచున్న న్యాయ పోరాట దీక్షకు మద్దతుగా రెండవరోజు పాచిపెంట మండలం పెద్దవలస పంచాయతీ తేట్టుదువలస గ్రామంలో న్యాయపోరాటం నిర్వహించారు.ఈ దీక్ష కార్యక్రమము మన్యం గిరిజన సేవా సంఘం మరియు మన్య సమైక్య వేదిక ఆధ్వర్యంలో జరిగినది.ఈ కార్యక్రమంలో మన్యం గిరిజన సేవా సంఘం అధ్యక్షులు మంచాల ఈశ్వరరావు, మన్య సమైక్య వేదిక గౌరవ రాష్ట్ర అధ్యక్షులు లు గిరిజనులు పాల్గొన్నారు. ఈ న్యాయ పోరాట దీక్ష కొనసాగుతుందని మంచాల ఈశ్వరరావు తెలిపారు.

